@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శనివారం 10 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్‌కు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



- రైతులు పంట గురించి ఆలోచించాలే తప్ప ఆందోళన చెందకూడదు:
- నర్సింగోలులో చంద్రబాబు ప్రసంగం
- ప్రకాశం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- 'మీ భూమి–మీ హక్కు' కింద రాజముద్రతో కొత్త పాస్‌బుక్‌ల పంపిణీ
- రూ.166 కోట్లతో పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్‌కు శంకుస్థాపన
- అధికారుల పనితీరుపై బహిరంగంగా సమీక్ష.. పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశం
- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి

**అమరావతి**

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా పాలన సాగిస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలులో శుక్రవారం ఆయన పర్యటించి, 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతు పొలంలో పంట గురించి ఆలోచించాలి గానీ, తన భూమి భద్రతపై - మిగతా3లో

# "ఓట్ల దొంగతనం" జరుగుతోంది

- "ఓట్ల దొంగతనం"పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన విపక్షాలు
- ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి కోరినట్లు వెల్లడించిన రాహుల్
- ప్రధాని, హోంమంత్రి, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపణ
- సీఈసీ రాజీనామా చేయాలని, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరపాలని డిమాండ్
- సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిన విపక్ష కూటమి





## నీట్ విధానంలో మరిన్ని సంస్కరణలు

- నీట్ పరీక్ష నిర్వహణలో కీలక మార్పులు చేయాలి
- పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలి
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సిఫార్సులు చేసింది.
- ఇక్కడ ఎన్టీఏ పార్లమెంటుకు (లోక్‌సభ, రాజ్యసభ) జవాబుదారీగా ఉండేలా చట్టపరమైన వ్యవస్థ

### వెలిగొండ పూర్తి ఫలాలు

# అందించేందుకు అడుగులు

- రూ.2,847 కోట్లు ఇస్తే రెండు దశల్లోనూ నీళ్లు
- రూ.941 కోట్లతో తొలిదశ ఆయకట్టుకు నీరు
- తదుపరి పనులపై దృష్టి సారిస్తోంది.
- రూ.14,432 కోట్లకు అంచనాల సవరణ.
- జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన తాగునీటి సరఫరా ప్రాజెక్టును వేసవి కాలం నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో అడుగులు



**అమరావతి**

వెలిగొండ ప్రాజెక్టులో రెండు టన్నెళ్లు పూర్తి చేసి, నల్లమలసాగర్ జలాశయంలో దాదాపు 7 టీఎంసీల నీళ్లు ప్రభుత్వం నింపింది. ఇప్పుడు తదుపరి పనులపైనా దృష్టి సారిస్తోంది. వీటిని పూర్తి చేసేందుకు మరో రూ.2,847 కోట్లు అవసరమని ప్రాథమికంగా లెక్కలు - మిగతా3లో

# జెన్ జీకి భయపడుతున్న కేంద్రం

- అందుకే దిల్లీని కోటలా'– నిరసనల వేళ సీజేపీ విమర్శలు
- రాజధానిలో ఇంటర్నెట్ బంద్!
- సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న దిల్లీ జంతర్ మంతర్ వద్ద సీజేపీ భారీ నిరసనలకు సిద్ధమైంది. తమకు భయపడి కేంద్రం ఆంక్షలు విధిస్తోందని ఆరోపించింది.
- మెట్రో, రైళ్లపై ఆంక్షలు– సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు






## ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని భారత్ అనుమతించదు

- ఫ్రీ మార్కెట్‌లో వినియోగదారులు తమకు నచ్చిన సేవలను ఎంచుకుంటారు
- వారికి పలు ఆప్షన్లను అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత
- కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



## నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంతో.. ట్రంప్ అసహనం

- నోబెల్ శాంతి పురస్కారం దక్కకపోవడంపై ట్రంప్ అసంతృప్తి
- విజేత నవీ పిళ్ళైను విమర్శిస్తూ చేసిన పోస్టును రీషేర్

### జనసేన ఎమ్మెల్యే బాలరాజుపై

# పవన్ కల్యాణ్ సీరియస్



- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై విచారణకు కమిటీ
- జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ
- బాలరాజు వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్న పవన్
- గతంలో హెచ్చరించినా తీరు మారకపోవడంతో ఆగ్రహం
- కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ప్రకటన

**అమరావతి**

జనసేన పార్టీకి చెందిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై వస్తున్న ఆరోపణల వ్యవహారంపై డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. బాలరాజుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు పవన్ కల్యాణ్ ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తున్నట్లు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయం పార్టీలో అంతర్గతంగా కలకలం రేపుతోంది. గత కొంతకాలంగా ఎమ్మెల్యే బాలరాజు వ్యవహారశైలి, పనితీరుపై పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల మీడియాలో ఆయనపై ఆరోపణలు - మిగతా3లో

# స్థానిక సమరానికి గ్రీన్ సిగ్నల్

- వైఎస్సార్సీపీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్
- హైకోర్టు ఇచ్చిన 6 వారాల గడువులోపు నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమని రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది.
- సర్ ప్రక్రియ పూర్తికాకుంటే పాత జాబితా ప్రకారమే ఎన్నికలు నిర్వహించుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం
- వార్డుల పునర్విభజన అడ్డుకోవడం, ఎన్నికలకు ఆటంకం కలిగించడమంటే ప్రజా ప్రయోజనాలను అడ్డుకోవడమేనని ధర్మాసనం వ్యాఖ్య



**అమరావతి**

వైఎస్సార్సీపీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. "సర్" ప్రక్రియ పూర్తయిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలంటూ వైఎస్సార్సీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఆ పార్టీ లేవనెత్తిన ఏ విషయాన్నీ అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోలేదు. హైకోర్టు ఇచ్చిన సమయం ప్రకారం 6 వారాల గడువులోపు నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమని రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే నోటిఫికేషన్ విడుదలలోపు సర్ ప్రక్రియ పూర్తైతే ఆ జాబితానే ప్రామాణికంగా తీసుకోవాలని సుప్రీంకోర్టు ఎస్ఈసీకి - మిగతా3లో

## వ్యాపారానికి కాదు, గుత్తాధిపత్యానికే మేము వ్యతిరేకం

- మోదీ సర్కార్‌పై రాహుల్, ఖర్గే తీవ్ర విమర్శలు
- ప్రతి వ్యాపార సంస్థకు సమాన అవకాశాలు ఉండాలి
- రాజకీయ మద్దతుతో సాగే పెట్టుబడిదారీ విధానానికి చరమగీతం పాడాలి



# "ఓట్ల దొంగతనం" జరుగుతోంది

దేశంలో "ఓట్ల దొంగతనం" జరుగుతోందంటూ తాము చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తమను కోరినట్లు లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ చుట్టూ అలుముకున్న వివాదంపై శుక్రవారం ఇండియా కూటమి నేతలు రాష్ట్రపతిని కలిసిన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సహా పలువురు విపక్ష నేతల ప్రతినిధి బృందం రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ముతో సమావేశమైంది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, భారత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వారు రాష్ట్రపతికి ఒక వినతిపత్రం సమర్పించారు.



సమావేశం అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని రాష్ట్రపతికి తెలియజేశామని చెప్పారు. "మా ఆరోపణలను నిరూపించేందుకు ఆధారాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఆమెకు సమయం ఉన్నప్పుడు తప్పకుండా ఆధారాలను సమర్పిస్తాం" అని రాహుల్ తెలిపారు. రాష్ట్రపతి తమ వాదనలను తిరస్కరించలేదని, ప్రశ్నించలేదని, సమావేశం సంతృప్తికరంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఈ అంశంపై సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించి, ప్రధాన న్యాయమూర్తికి కూడా ఒక వినతిపత్రం అందజేస్తామని రాహుల్ ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. రాష్ట్రపతి తమ వాదనలను ఓపికగా విన్నారని తెలిపారు. "ఓట్ల దొంగతనంపై మేం నాలుగు రోజులుగా చేస్తున్న ఆందోళనల గురించి రాష్ట్రపతికి వివరించాం. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చేసిన తీవ్రమైన తప్పిదాన్ని, ఎన్నికల కమిషన్ పనితీరుపై మా ఆందోళనలను తెలియజేశాం. ఈవీఎంలను పక్కనపెట్టి, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహించాలని మేం డిమాండ్ చేశాం" అని ఖర్గే వివరించారు.

టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. "మేం వినతిపత్రం ఇచ్చాం. దీనిపై విచారణ జరుపుతానని, వివరాలు పరిశీలిస్తానని, ఆధారాలు కావాలని ఆమె చెప్పడాన్ని మేం సానుకూల దృక్పథంతో చూస్తున్నాం. దేశ ప్రజలు ఆందోళనగా ఉన్నారు, రాజ్యాంగ పరిరక్షకురాలిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆమెను కోరాం" అని అన్నారు.

ఈ ప్రతినిధి బృందంలో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే, సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు. గత కొద్ది రోజులుగా ఎన్నికల కమిషన్, ఓటర్ల జాబితా సవరణ తీరుపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

# 'జెన్ జీకి భయపడుతున్న కేంద్రం

దిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (జబీూ) అక్టోబర్ 10న భారీ ఎత్తున నిరసన నిర్వహించనున్నట్లు పిలుపునివ్వగా దేశ రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇక్కడ మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు, ప్రజా రవాణాపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో సీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ నిరసనను అడ్డుకోవడానికి కేంద్రం దిల్లీని సైనిక కోటలా మార్చిందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న సీజేపీ దీనికి బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తుంది. ఇందులో భాగంగానే దిల్లీ జంతర్ మంతర్ వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపింది. ఈ క్రమంలోనే బెంగళూరు నుంచి తిరుగుపయనం అవుతూ ముంబై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే. తమ నిరసనను అడ్డుకోవడానికి ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించడం సరికాదని, వారిని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. శనివారం జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన నిరసనను విరమించుకోబోమని స్పష్టం చేశారు. జెన్ జీని చూసి కేంద్రం భయపడుతోందని వ్యాఖ్యలు చేసిన దీప్కే- యువతను చూసి అంతగా భయపడుతుంటే దేశం మొత్తాన్ని మూసేయండని ఆగ్రహం వ్యక్తం చేశారు. దిల్లీ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల ప్రైవేట్ ప్రాపర్టీ ఏం కాదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.




నిరసనల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఒకవైపు చెబుతూనే, మరోవైపు మెట్రో స్టేషన్లు, రైళ్ల రాకపోకలపై ఆంక్షలు విధించడం వల్ల ప్రజలకు మరింత ఇబ్బంది కలగదా? అని ప్రశ్నించారు. కేంద్రం చర్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని అభిజీత్ తెలిపారు. కశ్మీర్, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల నుంచి భద్రతా బలగాలను దిల్లీకి ఎందుకు తరలిస్తున్నారని, యువతను పాకిస్థానీలను చూసినట్లు చూస్తుందని దీప్కే మండిపడ్డారు. తనను అరెస్ట్ చేయడం వల్ల సమస్యలు పరిష్కారమవుతాయని ప్రభుత్వం భావిస్తే, ధైర్యముంటే తనను అరెస్ట్ చేయాలని సవాల్ విసిరారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ చేసిన దానికి ఆయన శిక్ష అనుభవించాలని, సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇక దిల్లీలో ప్రస్తుత పరిస్థితులను ఎమర్జెన్సీతో పోల్చారు మరో సీజేపీ నేత సౌరవ్ దాస్. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పార్టీ కార్యకర్తలను నిర్బంధిస్తున్నారని, కొందరిని గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. ఆంక్షలు, పరిమితులతో దిల్లీని కోటలా మార్చారని విమర్శించారు.

### మెట్రో, రైళ్లపై ఆంక్షలు- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

సీజేపీ నిరసనల నేపథ్యంలో రవాణా మార్గాలపై ప్రభుత్వం విధించిన ఆంక్షలపై దాఖలైన విజ్ఞప్తులను పరిశీలించిన సుప్రీం కోర్టు గురువారం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రధాన న్యాయమూర్తి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ- నిరసనల కారణంతో మెట్రో రైళ్లు, ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయకూడదని స్పష్టం చేసింది. గురుగ్రామ్, గ్రేటర్ నోయిడా నుంచి దిల్లీకి వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని వ్యాఖ్యానించింది. రవాణా సేవలపై తీసుకునే నిర్ణయాలను ప్రజలకు తప్పనిసరిగా ముందుగానే తెలియజేయాలని సూచించింది. నిరసనలకు జంతర్ మంతర్‌నే కొనసాగించాలా? ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని చూడాలా? అనే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని పేర్కొంది.

### దిల్లీ పోలీసుల ఉన్నత స్థాయి సమీక్ష- ఇంటర్నెట్ బంద్

సీజేపీ నిరసనల నేపథ్యంలో దిల్లీ పోలీస్ కమిషనర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్నతాధికారులు అత్యవసర సమావేశం నిర్వహించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. కేంద్ర హోం శాఖ ఆమోదంతో జంతర్ మంతర్ పరిసరాల్లో 4 కిలోమీటర్ల పరిధిలో అక్టోబర్ 9 రాత్రి 10 గంటల నుంచి అక్టోబర్ 10 రాత్రి 10 గంటల వరకు మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. న్యూదిల్లీ జిల్లా పరిధిలో దీమీూ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. ఇంకా 'యాన్ ఓపెన్ లెటర్ టు ఎవ్రీ సిటిజెన్' పేరుతో ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు సహకరించాలని పోలీసులు ఎక్స్ వేదికగా బహిరంగ లేఖను కూడా విడుదల చేశారు.

# నీట్ విధానంలో మరిన్ని సంస్కరణలు

ఈ ఏడాది నీట్ యూజీ 2026 ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలు, పరీక్ష రద్దు నేపథ్యంలో ఈ వ్యవహారంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన రిపోర్టును విడుదల చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో పారదర్శకతను పెంచడానికి, అక్రమాలను అరికట్టేందుకు కీలక సంస్కరణలను ప్రతిపాదించింది. ఇక్కడ ఎన్టీఏ పార్లమెంటుకు (లోక్‌సభ, రాజ్యసభ) జవాబుదారీగా ఉండేలా చట్టపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని విద్యా వ్యవహారాలపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయీ సంఘం సూచించింది. పరీక్షల నిర్వహణపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహా ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టడం చాలా ముఖ్యమని స్పష్టం చేసింది. పరీక్షలపై విశ్వాసం దెబ్బతినకుండా చూసేందుకు తగిన పార్లమెంటరీ వ్యవస్థను విద్యాశాఖ ప్రవేశపెట్టాలని కమిటీ తెలిపింది. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడాలనుకునే వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లు నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తుంటాయని, పరీక్ష నిర్వహణలోని బలహీనతలను ఉపయోగించుకునేందుకు చూస్తాయని పేర్కొంది.

ఈ నేపథ్యంలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ నీట్ యూజి 2026 పరీక్షను రద్దు చేయాల్సి రావడం మాత్రం సంస్థాగత, విధానపరమైన లోపాలను సృష్టిస్తోందని కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ సింగ్ నేతృత్వంలోని ఈ కమిటీ అభిప్రాయపడింది. అందుకే ఎన్టీఏలో తగినంత సిబ్బంది, పటిష్టమైన భద్రతా విధానాలు, స్పష్టమైన జవాబుదారీ వ్యవస్థలు ఉండాలని సూచించింది. ముఖ్యంగా చీూ ప్రశ్నాపత్రాలను తయారు చేసే అధ్యాపకులు, నిపుణుల గత చరిత్ర ముఖ్యంగా నైతికతను పరిశీలించడానికి ఒక ప్రత్యేక ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. క్వశ్చన్ పేపర్లు తయారు చేసే వారికి కూడా ఏ ప్రశ్నలు పరీక్షలు వస్తున్నాయో ముందుగా తెలియకుండా ఉండేలా



ఎన్టీఏ పెద్ద క్వశ్చన్ బ్యాంకులను రూపొందించాలని స్పష్టం చేసింది.

### ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా ప్రశ్నలు!

ఇదే సమయంలో కంప్యూటర్ బేస్డ్ ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా చివరి క్షణంలో ప్రశ్నలను ఎంపిక చేసే విధానం రావాలని కమిటీ పేర్కొంది. పెన్ అండ్ పేపర్ పద్ధతిలో నిర్వహించే నీట్‌లో ప్రశ్నా పత్రాల లీకేజీ ప్రమాదం ఎక్కువగా ఉందన్న కమిటీ, దీనిని అధిగమించడానికి నీట్ యూజీని పూర్తి స్థాయిలో కంప్యూటర్ బేస్డ్ టెస్టుగా నిర్వహించాలని రికమెండ్ చేసింది. ఇదే సమయంలో ప్రైవేట్ పరీక్షా కేంద్రాలపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలు, డిజిటల్ కేంద్రాల ద్వారానే ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని సూచించింది. కొన్ని కారణాల వల్ల పరీక్ష కేంద్రాలకు కొద్దిగా ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అండర్‌టేకింగ్ తీసుకొని పరీక్ష రాయడానికి అనుమతించాలని పార్లమెంటరీ ప్యానెల్ పేర్కొంది.

### మే 3న పరీక్ష- తర్వాత రద్దు- రీ ఎగ్జామ్!

ఈ ఏడాది మే 3న దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 కేంద్రాల్లో నీట్ యూజీ పరీక్ష నిర్వహించగా, సుమారు 22 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. అయితే వ్యవస్థీకృత ముఠాలు ప్రశ్నాపత్రాన్ని లీక్ చేశారన్న ఆరోపణలతో మే 12న ఎన్టీఏ ఈ పరీక్షను రద్దు చేసింది. తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో జూన్ 21న నీట్ యూజీ 2026 రీ ఎగ్జామ్ నిర్వహించారు. ఇక ఈ కేసును విచారించిన కేంద్ర దర్యాప్తు సంస్థ - ఒక కెమిస్ట్రీ లెక్చరర్‌ను అరెస్ట్ చేసింది. పరీక్షకు ముందే పుణెలోని ఒక స్పెషల్ కోచింగ్ క్లాస్‌లోని విద్యార్థులకు ఆయన ప్రశ్నలు, ఆప్షన్లు, సరైన సమాధానాల్ని చెప్పారని, అవి అసలు ప్రశ్నా పత్రంతో సరిపోలాయని సీబీఐ కూడా నిర్ధరించింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు, ఇతర పౌర సమాజ సంస్థలు, ప్రతిపక్షాలు దీనిపై పెద్ద ఆందోళన నిర్వహించాయి. దిల్లీ జంతర్ మంతర్ కేంద్రంగా అభిజీత్ దీప్కే నేతృత్వంలో కాక్రోచ్ జనతా పార్టీ చేసిన నిరసనలు చాలా రోజులు కొనసాగాయి. ఈ క్రమంలోనే అప్పటి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేయగా, కొన్ని రోజులకు ఆయన తప్పుకున్నారు. ఆయన స్థానంలో ప్రహ్లాద్ జోషిని కేంద్రం విద్యాశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. అయినా అప్పటి నుంచి కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు దేశంలో పరీక్షల నిర్వహణపై, విద్యా వ్యవస్థపై ప్రశ్నిస్తూనే ఉన్నాయి.

## 'ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని భారత్ అనుమతించదు'

భారత్‌లో ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని అనుమతించదని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించేందుకు భారత్‌లో తమ సంస్థను అనుమతించడం లేదని స్టార్‌లింక్ అధిపతి ఎలాన్ మస్క్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో శుక్రవారం ఆయన ఈ మేరకు స్పందించారు. ప్రస్తుతం ఒక కంపెనీ గురించి అందరూ ఎక్కువగా చర్చిస్తున్నారని సింధియా తెలిపారు. వాస్తవానికి ఇప్పటికే మూడు కంపెనీలకు శాట్‌కామ్ లైసెన్సులు మంజూరు చేసినట్లు సింధియా వెల్లడించారు. అయితే, భద్రతా ప్రమాణాలు, నిర్దేశిత మార్గదర్శకాలను నెరవేర్చిన తర్వాతే ఆయా సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించగలవని సింధియా స్పష్టంచేశారు. ఫ్రీ మార్కెట్‌లో వినియోగదారులు తమకు నచ్చిన సేవలను ఎంచుకుంటారని, వారికి పలు ఆప్షన్లను అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. మస్క్‌కు మద్దతు తెలుపుతూ రాహుల్ చేసిన పోస్టుపైనా ఆయన మండిపడ్డారు. గతంలో ఒక నిర్దిష్ట వ్యక్తికి లైసెన్స్ ఇవ్వడంపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిందని అన్నారు. ఇప్పుడు అదే వ్యక్తితో చేతులు కలిపి ఆయనకు లైసెన్స్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించడం ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని సింధియా విమర్శించారు.

### తీవ్ర దుమారం రేపుతున్న మస్క్ వ్యాఖ్యలు

స్టార్‌లింక్‌ను భారత్‌లోకి రాకుండా కొందరు శక్తిమంతులు అడ్డుకుంటున్నారని ఎలాన్ మస్క్ ఇటీవల ఆరోపించారు. వారు టెలికాం రంగంలో గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారన్న మస్క్, ఇండియాకు అంబానీయే బాసా? అని అన్నారు. మస్క్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దుమారం రేపుతున్నాయి. అయితే, మస్క్? వ్యాఖ్యలను భారత్ ఖండించింది. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలపై స్టార్‌లింక్ సహా జియో, ఎయిర్‌టెల్ వంటి భారత సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయని, ఇప్పటివరకు దేనికీ పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వలేదని తెలిపింది. ఆ మూడు సంస్థలూ ఒకే దశలో ఉన్నాయని తెలిపిన ప్రభుత్వం భద్రతా ప్రమాణాల తనిఖీల తర్వాత మాత్రమే స్పెక్ట్రమ్ కేటాయింపులు ఉంటాయని వివరించింది. మరోవైపు, మస్క్ ఆరోపణల వెనుక భారతీయుల మీద ప్రేమ కంటే, తన వ్యాపార, అమెరికా వ్యూహాత్మక ప్రయోజనాలే దాగి ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ భద్రతను పణంగా పెట్టి, భారత సంపదను కొల్లగొట్టే మస్క్ స్టార్‌లింక్ మనకు నిజంగా అవసరమా అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ప్రపంచంలో చౌకగా డేటా దొరికే భారత్‌లో ఈ వ్యవహారంపై నిపుణులు, నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఉక్రెయిన్, ఇరాన్, ఇజ్రాయెల్ వంటి దేశాల్లో స్టార్‌లింక్ సేవలను అమెరికా తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల కోసం ఒక ఆయుధంగా వాడుకుంటోందని అలాంటి సాంకేతికత విషయంలో భారత ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించడం సమంజసమేనని విశ్లేషకులు చెబుతున్నారు. మస్క్ చెబుతున్న 'చౌక' ఇంటర్నెట్ వాదనను నెటిజన్లు, నిపుణులు డేటాతో సహా తీవ్రంగా ఎండగడుతున్నారు. ప్రస్తుతం భారత్‌లో 100 వీఎజూం వేగమున్న ఇంటర్నెట్ కోసం నెలకు సగటున రూ.700 నుంచి రూ.900 రూపాయలు మాత్రమే ఖర్చవుతోంది. అదే చైనాలో రూ.2,000 నుంచి రూ.3,000 వరకు ఉంది. కానీ, మస్క్ స్టార్‌లింక్ ఇంటర్నెట్ వాడాలంటే నెలకు రూ. 8,000 చెల్లించాలి. దానికి తోడు పరికరాల ఇన్‌స్టాలేషన్ కోసం అదనంగా వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని నెటిజెన్లు పోస్టులు పెడుతున్నారు. నెలకు ఏడు వందలు కట్టే భారతీయులకు, రూ. 8,000కు పైగా వసూలు చేసే స్టార్‌లింక్ ఏ రకంగా చౌక అవుతుందని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇది కచ్చితంగా దేశ సంపదను భారీగా కొల్లగొట్టి బయటకు తరలించడమేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు భారత టెలికాం రంగంలో పోటీ కొరవడి కేవలం కొన్ని సంస్థల ఆధిపత్యమే కొనసాగుతోందన్న మస్క్ వాదనలో నిజం లేకపోలేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. డేటా ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, నెట్‌వర్క్ నాణ్యత మాత్రం నాసిరకంగా ఉంటోందని టెలికాం రంగంలో పోటీ పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని మరికొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## వ్యాపారానికి కాదు, గుత్తాధిపత్యానికే మేము వ్యతిరేకం

దేశంలో ప్రతి వ్యాపార సంస్థకు కూడా సమానంగా అవకాశాలు ఉండాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. కేవలం రాజకీయ అండతోనే కొన్ని సంస్థలకు ప్రత్యేకంగా ప్రయోజనం కల్పించే విధానాన్ని అంతం చేసి, పోటీ వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆవిష్కరణలు, కష్టపడి పనిచేసే తత్వంపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. భారత్‌లో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు వాణిజ్యపర అనుమతులు ఇంకా లభించలేదని స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఈ చర్చ మొదలైంది. గురువారం రోజు మస్క్ చేసిన ఎక్స్ పోస్టుకు రాహుల్ బదులివ్వడం, మళ్లీ మస్క్ థ్యాంక్యూ చెప్పారు. తాను వ్యాపారాలకు వ్యతిరేకం కాదని, కేవలం గుత్తాధిపత్యానికే వ్యతిరేకమని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ మేరకు రాహుల్ తన వాట్సాప్ ఛానల్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధించాలంటే ప్రతీ చిన్నా, పెద్ద వ్యాపార సంస్థకు సమాన అవకాశాలు కల్పించాలని, ఇందుకోసం లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉండాలని డిమాండ్ చేశారు. మరోవైపు వివిధ రంగాల్లో పోటీని తగ్గించి గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహిస్తోందని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై ఖర్గే, రాహుల్ గాంధీ శుక్రవారం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### ఇండియాకు అసలు బాస్ అంబానీనా?

అంతకుముందు భారత చట్టాలు, నిబంధనలు అన్నీ పాటిస్తూ ఐదేళ్లుగా చూస్తున్నా స్టార్‌లింక్‌కు ఇండియాలో లైసెన్స్ రాలేదని, గుత్తాధిపత్యం చెలాయిస్తున్న కొందరు బడా వ్యాపారులు తమకు లైసెన్స్ రాకుండా అడ్డుకుంటున్నారని మస్క్ తెలిపారు. ఇంకా ఇండియాకు అసలు బాస్ అంబానీనా? అని మస్క్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి స్పందించిన రాహుల్ 'వెల్‌కమ్ టు ఇండియా ఎలాన్. మరో వ్యక్తి గురించి కూడా తెలుసుకునే వరకు వెయిట్ చెయ్' అని రిప్లై ఇచ్చారు. దీనికి మస్క్ మళ్లీ థ్యాంక్యూ చెప్పి, ఇది చాలా ఆందోళనకర విషయం అన్నారు. ఈ క్రమంలోనే ప్రతి వ్యాపార సంస్థకు ఇండియాలో సమాన అవకాశాలు ఉండాలని రాహుల్ ఓ వీడియోలో తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే కూడా ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మోదీ ప్రభుత్వ విధానాలు తమకు అనుకూలమైన పెట్టుబడిదారులకే అవకాశం ఇచ్చి ఆర్థిక వ్యవస్థపై నియంత్రణ కలిగి ఉండేలా ఉన్నాయని, దీని ద్వారా బీజేపీ ప్రయోజనాలు పొందుతోందని విమర్శలు గుప్పించారు. మొత్తానికే పోటీని అంతం చేసి గుత్తాధిపత్యం చెలాయిస్తున్న లేదా రెండు ప్రధాన సంస్థల ఆధిపత్యాన్నే ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక వ్యవస్థ పునాదులు దెబ్బతింటున్నాయని ఖర్గే పేర్కొన్నారు. ఈ విధానాన్ని ఆర్థిక ఉగ్రవాదం (ఎకనామిక్ టెర్రరిజం) అని ఆయన అభివర్ణించారు.

### టెలికాం, విమానయాన రంగంలో పోటీనే లేదు: ఖర్గే

తన వాదనకు బలం చేకూర్చేలా ఖర్గే ఉదాహరణలతో వివరించారు. ఇక్కడ టెలికాం, విమానయాన రంగాలను ఆయన ప్రస్తావించారు. 2014కు ముందు టెలికాం రంగంలో ఇండియాలో 13 సంస్థలు ఉండగా, ప్రస్తుతం 3 ప్రైవేట్ సంస్థలే మిగిలాయని ఖర్గే గుర్తు చేశారు. ఇంకా దేశీయ విమానయాన రంగంలో కూడా 2014కు ముందు వరకు 7 ప్రధాన సంస్థలు ఉండేవని, ప్రస్తుతం అక్కడా రెండు ప్రధాన సంస్థలే మిగిలాయని ఆరోపించారు. ఇంకా వీటికి తోడు డిజిటల్ పేమెంట్స్, ఫుడ్ డెలివరీ యాప్స్, సిమెంట్ వంటి రంగాల్లోనూ క్రమంగా పోటీ లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యంగా మారిందని ఖర్గే విరుచుకుపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు పెద్ద సంఖ్యలో మూతపడుతున్నాయని, యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోందని అన్నారు. ఇదిలా ఉండగా స్టార్‌లింక్ కమర్షియల్ లైసెన్స్ గురించి మస్క్ చేసిన ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలు అందించడానికి దరఖాస్తు చేసుకున్న అన్ని సంస్థలకు తాము సమాన అవకాశాలు కల్పిస్తున్నామని, వివక్ష లేని న్యాయమైన విధానం అమల్లో ఉందన్నారు. ఇక్కడ అవసరమైన భద్రతా పరిశీలనలు, స్పెక్ట్రమ్‌కు సంబంధించిన అనుమతులు పూర్తయ్యే వరకు ఏ సంస్థ కూడా వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించలేదని తెలిపింది. ఈ క్రమంలోనే స్టార్‌లింక్ అనుమతుల అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

ఆందోళన చెందకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల విషయంలో జరిగిన అవకతవకలను సరిదిద్ది, రైతులకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "మీ భూమి మీదే, హక్కు మీదే, ఆ హక్కును కాపాడే బాధ్యత మాది. అందుకే పాత పాస్‌బుక్‌లపై నాయకుల బొమ్మలు తొలగించి, ప్రభుత్వ రాజముద్రతో గ్యారెంటీ ఇస్తున్నాం" అని అన్నారు. వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన 22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 16.48 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించామని, ప్రకాశం జిల్లాలోనే 3,304 ఎకరాల భూ సమస్యలను పరిష్కరించి 7,980 కుటుంబాల ఆశలను నిజం చేశామని తెలిపారు. గర్భకంద్రిగ వంటి ఏళ్లనాటి భూములకు సైతం విముక్తి కల్పించామన్నారు. భూ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి, బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరిచామని, రైతులు తమ ఇంటి నుంచే తమ భూమి వివరాలను ఫోన్‌లో చూసుకోవచ్చని చెప్పారు. ప్రతి నెలా 9వ తేదీన ఈ కార్యక్రమ పురోగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని, అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.



**ప్రాజెక్టులకు శంకుస్థాపన.. అభివృద్ధికి బాటలు**

ఈ పర్యటనలో భాగంగా, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్ నిర్మాణానికి, పాలేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 9,500 ఎకరాలకు సాగునీరు, 15 గ్రామాల్లోని 30,000 మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను నీళ్లు విడుదల చేశాకే జాతికి అంకితం చేశామని, ఫేజ్-2ను కూడా పూర్తి చేసి ఏటా నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే మూడేళ్లలో రూ.36 వేల కోట్లతో 35 ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. రామాయపట్నం పోర్టును వేగంగా పూర్తి చేస్తున్నామని, బీపీసీఎల్ రూ.50 వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని అన్నారు. దోనకొండను కీలక పారిశ్రామిక టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

**వేదికపైనే 'పబ్లిక్ ఆడిట్'.. అధికారులకు చురకలు**

ఈ సభలో అందరి దృష్టినీ ఆకర్షించిన ప్రధాన ఘట్టం.. చంద్రబాబు వేదికపైనే నిర్వహించిన 'పబ్లిక్ ఆడిట్'. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను వేదికపైకి పిలిచి, ప్రజా స్పందన ఆధారంగా రూపొందించిన పనితీరు గణాంకాలను (పెర్ఫార్మెన్స్ డేటా) చదివి వినిపించారు. రాష్ట్ర సగటుతో పోలిస్తే ప్రకాశం జిల్లా, కొండేపి నియోజకవర్గం ఏయే అంశాల్లో వెనుకబడి ఉందో అంకెలతో సహా వివరించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా (-7.93%), రవాణా శాఖ పన్నులు (-7.32%), రీ-సర్వే (-7.53%), అంగన్‌వాడీ సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటి అంశాల్లో ప్రతికూల పనితీరుపై అధికారులను నేరుగా ప్రశ్నించారు. "మీరు సరిగా పనిచేయకపోతే ప్రజలు నన్ను నిందిస్తారు. మీవల్ల నేను మాట పడాలా? పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అదే సమయంలో గృహ నిర్మాణం (హౌసింగ్), ఇసుక సరఫరా, మత్స్యకార భరోసా వంటి అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన అధికారులను అభినందించారు.

**నాలుక చెప్పిందని కాకుండా, మంచి ఆహారం తీసుకోవాలి**

రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చంద్రబాబు తెలిపారు. ఆరోగ్యమే అసలైన సంపద అని, తాను రోజూ మూడు కోడిగుడ్లలోని తెల్లసొనతో చేసిన ఆమ్లెట్ తింటానని, అదే తన ఆరోగ్య రహస్యమని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ వంటగదినే ఔషధశాలగా మార్చుకోవాలని, నాలుక చెప్పిందని కాకుండా శరీరానికి ఏది మంచిదో అదే తినాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, సరైన సమయంలో మందులు వేసుకునేలా గుర్తుచేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

**సంక్షేమం, రాజకీయ అంశాలపై వ్యాఖ్యలు**

ఎన్డీఏ ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ వేగంతో పనిచేస్తోందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ట్రిబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని మరింత వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ వంటివి విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, తాము 34 శాతానికి పెంచితే, ప్రత్యర్థులు కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని ఆరోపించారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా, పార్టీపరంగా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు బీసీలకు ఇచ్చి వారి రాజకీయ ఎదుగుదలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

**నేను నీతిమంతుడిగా ఉంటే సరిపోదు**

నీతివంతమైన రాజకీయాలు చేయడమే తన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "నేను నీతివంతుడిగా ఉంటే సరిపోదు, నా కింద పనిచేసే అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు కూడా అవినీతికి దూరంగా ఉండాలి. చిత్రగుప్తుడిలా అందరి ఖాతాలను రాసుకుంటున్నాను. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినైనా ఉపేక్షించేది లేదు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగితే ఎవరికీ తెలియదనుకోవడం భ్రమ. నేను 360 డిగ్రీల కోణంలో అందరినీ గమనిస్తున్నాను" అని హెచ్చరించారు. ప్రజాసేవకుడిగా ప్రజల బాగోగులే తనకు ముఖ్యమని, దేశభక్తిని, రాష్ట్రంపై అభిమానాన్ని పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలని కోరారు. అంతిమంగా, ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# సీట్ల సర్దుబాటు ఎలా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనున్న వేళ, అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల సర్దుబాటు అత్యంత సంక్లిష్టమైన ఘట్టంగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉండవల్లిలో సమావేశమై పొత్తులు, మేయర్, జెడ్పీటీసీ, చైర్‌పర్సన్ స్థానాల విభజనపై సుదీర్ఘంగా చర్చించారు. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో అగ్రనేతలు ఇద్దరూ కలిసి ఒక నిర్ణయం తీసుకుంటే నియోజకవర్గ స్థాయి వరకు కేడర్ క్రమశిక్షణతో పనిచేసింది. కానీ, గ్రామీణ, పట్టణ స్థాయి పోలింగ్ బూత్‌ల వద్ద ముఖాముఖి తలపడే స్థానిక పోరులో కేవలం బాబు-పవన్‌ల భేటీలు, పిలుపులు కింది స్థాయి శ్రేణులను పూర్తిగా ఒకే తాటిపైకి తేగలవా అనేది ఇప్పుడు ఏపీ రాజకీయంలో అసలైన ప్రశ్న.శాసనసభ ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేసి 100% స్ట్రైక్ రేట్ సాధించిన తర్వాత జనసేన కేడర్ ఆత్మవిశ్వాసం, ఆకాంక్షలు ఆకాశాన్ని తాకాయి. సార్వత్రిక ఎన్నికల సమయాన రాష్ట్ర ప్రయోజనాల కోసం 21 సీట్లకే పరిమితమయ్యామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం తమ ఆత్మగౌరవానికి భంగం కలగనివ్వబోమని పవన్ కళ్యాణ్ తో పాటు జనసేన ముఖ్య నేతలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో జనసేన గ్రాఫ్ బలంగా ఉందని, అసెంబ్లీ ఎన్నికల నాటి ఫార్ములా ఇక్కడ వర్తించదని కేడర్ ఇప్పటికే తేగేసి చెబుతోంది. 30 శాతానికి పైగా స్థానాలు దక్కించుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో సొంత నాయకత్వాన్ని బలపరుచుకోవాలని జనసేన పట్టుబడుతోంది. అటు తెలుగుదేశం పార్టీకి గ్రామీణ ఏపీలో ఐదు దశాబ్దాల బలమైన ఓటు బ్యాంకు, బూత్ స్థాయి బలగాలు ఉన్నాయి. గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ వేధింపులు ఎదుర్కొని, స్థానికంగా పార్టీ జెండాను నిలబెట్టిన టీడీపీ గ్రామ స్థాయి నేతలు ఈసారి ఎలాగైనా పదవులు చేజిక్కించుకోవాలని ఆరాటపడుతున్నారు. చంద్రబాబు ఎన్ని సర్దుబాట్లు చెప్పినా.. తమకు దక్కాల్సిన సర్పంచ్, ఎంపీటీసీ లేదా కౌన్సిలర్ సీటును జనసేనకో, బీజేపీకో కేటాయిస్తే ఊరుకునే పరిస్థితి క్షేత్రస్థాయి టీడీపీ నేతల్లో లేదు. ఒకవేళ పార్టీ నుంచి అధికారికంగా బి-ఫామ్ రాకపోయినా 'రెబెల్స్'గా అభ్యర్థులను దింపడానికో లేదా స్వతంత్రంగా పోటీ చేయడానికో స్థానిక టీడీపీ శ్రేణులు వెనుకాడేలా లేవు. ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఈ కూటమిలోని అసమ్మతిని అనుకూలంగా మార్చుకోవడానికి వేచి చూస్తోంది. నియోజకవర్గ స్థాయిలో చంద్రబాబు, పవన్ ఎంత మైత్రిని ప్రదర్శించినా, పంచాయతీ, వార్డు స్థాయిలో కుటుంబాలు, పాత కక్షలు, వ్యక్తిగత ప్రాబల్యాలే గెలుపోటములను శాసిస్తాయి. కూటమిలో సీటు దక్కని టీడీపీ లేదా జనసేన అసంతృప్త నేతలు తిరుగుబాటు అభ్యర్థులుగా పోటీ చేస్తే ఓట్లు చీలిపోవడం ఖాయం. ఆ చీలిక ద్వారా తాము పుంజుకోవచ్చని వైఎస్సార్‌సీపీ ఆశిస్తోంది. ఈ రకమైన సాంప్రదాయ స్థానిక వైరుధ్యాలను అగ్రనేతలు పైస్థాయి నుంచి నియంత్రించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి.ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు చంద్రబాబు బలం ఉన్న చోట మిత్రపక్షానికే ప్రాధాన్యం అనే ఫార్ములాను ప్రతిపాదించారు. అయితే, ఒక నిర్దిష్ట పంచాయతీలో లేదా వార్డులో టీడీపీకి ఎక్కువ బలముందా, లేక జనసేనకు ఉందా అని తేల్చడం కత్తిమీద సాము లాంటిది. పార్టీ కమిటీల నిర్వహణ, ఉమ్మడి సర్వేలు, నామినేటెడ్ పదవుల హామీలతో అసంతృప్తిని చల్లార్చాలని బాబు-పవన్ ప్రయత్నిస్తున్నప్పటికీ, అధికారం తలుపు తడుడుతున్న వేళ పదవుల కోసం ద్వితీయ శ్రేణి నేతల మధ్య పోటీ రాపిడికి దారితీస్తోంది. రాష్ట్రస్థాయిలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఐక్యత ఎంత పటిష్టంగా ఉన్నప్పటికీ, స్థానిక ఎన్నికలు అనేది పూర్తిగా కింది స్థాయి నాయకుల ఉనికి, భవిష్యత్తుకు సంబంధించిన అంశం. పంచాయతీ, మున్సిపాలిటీ స్థాయిలో చోటుచేసుకునే ఫ్రెండ్లీ ఫైట్లు లేదా తిరుగుబాట్లు ప్రధాన కూటమి ఐక్యతను దెబ్బతీయకుండా, కేడర్‌ను సమన్వయం చేయడమే అమరావతి పెద్దలకు రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు కానుంది.




## ఏపీలో కొత్త పార్టీకి స్పేస్ ఉందా

**విజయవాడ :** ఏపీ రాజకీయం ఎప్పుడూ వేడిమీదే ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ఏపీ పొలిటికల్ స్క్రీన్‌పై సరికొత్త ట్రెండ్ కనిపిస్తోంది. జడ శ్రవణ్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ విజయకుమార్, బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్, మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావు, కేకే సర్వేస్ కొండేటి కిరణ్.. చివరికి వైఎస్సార్‌సీపీ నుంచి దూరమైన రాజ్యసభ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వరకు కొత్త రాజకీయ వేదికలు, పార్టీలు లేదా స్వతంత్ర రాజకీయం వైపు ప్రయాణిస్తుండటం చర్చనీయాంశమవుతోంది. అసలు ఏపీలో రాజకీయం అంటే అంత సింపుల్ అయిపోయిందా? ప్రెస్ మీట్లు పెట్టడం, జెండా ఎగరేయడం, కొత్త పార్టీ అని ప్రకటించేయడం ఇంత సులువైన వ్యవహారమా? అనే ప్రశ్నలు సామాన్య ప్రజల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. కొత్త పార్టీల స్థాపన వెనుక ప్రధానంగా మూడే మూడు అంశాలు కనిపిస్తున్నాయి. మొదటిది రిటైర్మెంట్ పొలిటికల్ అంబిషన్ , రెండోది సామాజిక వర్గాల ఆత్మగౌరవ పోరాటాలు , మూడోది ప్రధాన పార్టీల్లో అవకాశాలు దక్కక సొంత దుకాణం తెరవడం! కానీ, క్షేత్రస్థాయిలో ఒక రాజకీయ పార్టీని స్థాపించి, దానిని జిల్లాల వారీగా, మండలాల వారీగా కేడర్‌తో నిర్మించడం, భారీ ఎత్తున ఎన్నికల వ్యయాన్ని తట్టుకోవడం ఎంత సంక్లిష్టమైన విషయమో ఈ కొత్త నేతలు గుర్తించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. కేవలం టివి డిబేట్లు, సోషల్ మీడియా క్లిప్పింగులతో ఎన్నికల్లో నెగ్గుకురావచ్చనే భ్రమలోనే ఈ కొత్త పార్టీల హడావుడి సాగుతోంది.ఇక అసలైన ప్రశ్నకు వస్తే.. ఈ కొత్త రాజకీయ వేదికల్లో ఒక్కటైనా ప్రధాన పార్టీలైన తెలుగుదేశం , వైఎస్సార్‌సీపీ లేదా కూటమిలో భాగమైన జనసేన ఓటు బ్యాంకును చీల్చగలదా? దీనికి సమాధానం ఖచ్చితంగా లేదు అనే వస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖాముఖి రాజకీయాలకు అలవాటుపడిన రాష్ట్రం. ఇక్కడ ఓటరు చాలా స్పష్టంగా అధికార-ప్రతిపక్షాల మధ్యే తన తీర్పును విభజిస్తాడు.

## పెడనలో హజరత్ మహబూబ్ సుభాని ఉరుసు మహోత్సవం

ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన అక్టోబర్ 9(మీ వార్త ప్రతినిధి)** పెడన పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో హజరత్ మహబూబ్ సుభాని జెండా వద్ద నిర్వహించిన ఉరుసు మహోత్సవంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ వీరంకి వెంకట గురుమూర్తి గారు, పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ , రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ బొడ్డు వేణుగోపాలరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులతో కలిసి ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఉరుసు మహోత్సవం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. మతసామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవం సమాజంలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథసారథి పివిఎన్ మాధవ్ ని కలిసిన కార్యవర్గ సభ్యులు



**విజయవాడ అక్టోబర్ 9(మీ వార్త ప్రతినిధి)** ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథసారథి పివిఎన్ మాధవ్ ని మర్యాదపూర్వంగా మన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆలపాటి లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా సెక్రెటరీ ఇల్లూరినాగబాబు కిసాన్ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ జంపాల బాలకృష్ణ గారు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మరియు మార్కెట్ డైరెక్టర్ బంద్రెడ్డి నాగ రామాంజనేయులు బంటుమిల్లి మండల ఉపాధ్యక్షులు చిట్టి మోతు నాగేశ్వరరావు గౌడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

## తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "రెడ్ రిబ్బన్ క్లబ్" ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్ పై అవగాహన కార్యక్రమం



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 9 :** తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "రెడ్ రిబ్బన్ క్లబ్" ఆధ్వర్యంలో శుక్రవారం ఉమెన్ ఎంపవర్మెంట్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆడపిల్లల్లో సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వలన వచ్చే పౌష్టికాహార లోపాలు, నివారణ చర్యలు గురించి ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ లలిత మాట్లాడుతూ... ఆడపిల్లల్లు సమతుల్య ఆహారం తీసుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని విద్యార్థినులకు తెలియజేశారు. అనంతరం "రెడ్ రిబ్బన్ క్లబ్" ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్లపురం జి.హెచ్.డి.డాక్టర్. ఎమ్. వెంకటలక్ష్మి, అల్లిపూడి జి.హెచ్.డి.డాక్టర్. సత్యవేణి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి వారి సమస్యలకు చక్కని పరిష్కారాలను తెలియజేశారు. అనంతరం విద్యార్థుల కోసం ఉచిత హోమియో శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది విద్యార్థులకు మెడికల్ చెక్ అప్ చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అలీన.పి.వి.కె.ఎమ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. దివాకర్, ఎం శ్రీనివాస్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కుమార్తె పుట్టినరోజుకు భవిత దివ్యాంగుల పాఠశాలకు ఉచితంగా వాటర్ ట్యాంక్ అందజేసిన తండ్రి.

ప్రత్తిపాడు నియోజకవర్గం.



**ఏలేశ్వరం;అక్టోబర్ 09(మీ వార్త విలేకరి)** పట్టణంలోని , స్థానిక భవిత దివ్యాంగుల పాఠశాలకు కొండెంపూడి వినాయక తన కుమార్తె చాందిని పుట్టినరోజు సందర్భంగా వాటర్ ట్యాంక్ ను ఉచితంగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కొండెంపూడి వినాయక మాట్లాడుతూ , మిత్రుల ద్వారా ఈ పాఠశాల గురించి తెలియడంతో, తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఈ వాటర్ ట్యాంక్ ను అందజేయడం జరిగిందని, అంటూ ఎంతో ఆనందంగా తెలియజేశారు.ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు వాణి పద్మజ,పి.బుజ్జి,సిరి ఫాస్ట్ ఫుడ్ కృష్ణ,కె. లోకేష్,ఎండి అల్తాఫ్ సహనూర్ , ఎమ్.రమణ తదితరులు పాల్గున్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పోలవరం మీ వార్త అక్టోబర్ 10** అక్టోబర్ 10 శనివారం పోలవరం ప్రాజెక్ట్ 33ఎజ కేవీ ఫీడర్లలో మరమ్మతు పనులు చేపట్టనున్నారు. ఈ కారణంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. పోలవరం, ఎడ్లగూడెం కృష్ణారావుపేట, బంగారమ్మ పేట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఫీడర్ల మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిచే సమయంలో వినియోగదారులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర విద్యుత్ అవసరాలకు సంబంధించి వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.మరమ్మతు పనులకు ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.సరఫరా పునరుద్ధరణ పనులు పూర్తయిన అనంతరం విద్యుత్ అందుబాటులోకి రానుంది.ఈ మేరకు జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అహ్మద్ ఖాన్ ప్రకటన విడుదల చేశారు.

# కార్యకర్తల కష్టాన్ని గుర్తిస్తాం -- టీడీపీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లాలి : జిల్లా టీడీపీ అధ్యక్షుడు గుత్తుల సాయి





**రాజోలు, అక్టోబర్ 9** నియోజకవర్గంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాజోలు టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కేడర్ విత్ లీడర్" కార్యక్రమం శివకోటి గ్రామంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పెచ్చెట్టి నరసింహారావు (బాబు) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటిగా శ్రీమతి గొల్లపల్లి అమూల్య, గుత్తుల సాయి, గంధం పల్లంరాజు, పెచ్చెట్టి బాబు మరియు పార్టీ శ్రేణులతో కలిసి అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాలు గెలవాలని, కూటమి పార్టీలు అయిన టిడిపి జనసేన బిజెపి సమన్వయంతో ముందుకు వెళ్లాలని గ్రామాలలో ఎటువంటి భేషజాలకు పోకుండా, గొడ్డలి పార్టీ వాళ్లకు తావు ఇవ్వకుండా గెలుపు గుర్రాలను అభ్యర్థులుగా నిలబెట్టి నూటికి నూరు శాతం స్థానిక సంస్థలను కైవసం చేసుకోవాలని కూటమి శ్రేణులకు నేతలు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన జరుగుతుందని రాష్ట్ర ప్రజలందరూ కూడా ప్రభుత్వ పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రజలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పన జరుగుతుందని అలాగే యువతకు అనేక కంపెనీలు, పెట్టుబడులు తీసుకురావడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, సమయానికి పెన్షన్లు అందిస్తున్నామని స్త్రీ శక్తి ద్వారా మహిళలకు మేలు జరిగిందని ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, నేతన్న నేస్తం ద్వారా అన్ని వర్గాలకు ఎంతో మేలు జరిగిందని ప్రజలు కూడా కూటమి ప్రభుత్వ పరిపాలన పట్ల సంతోషంగా ఉన్నారని ఇంకా ఏవైనా ప్రజలకు అందవలసినవి ఉంటే దశలవారీగా అన్ని వారికి లబ్ధి చేకూరే విధముగా చర్యలు చేపడతామని ప్రజలకు తెలియజేయాలని కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో కష్టపడ్డ కార్యకర్తలను కచ్చితంగా పార్టీ గుర్తిస్తుందని గ్రామస్థాయిలో కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి పదవులను కట్టబెడతామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన నియోజకవర్గంలోని టిడిపి ఎంపీటీసీ సభ్యులకు నేతల చేతుల మీదుగా దుస్సాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సఖినేటిపల్లి మండలం మోరి గ్రామానికి చెందిన సుంకర గంగరాజు విజయ దంపతులకు జన్మించిన బిడ్డకు అత్యవసర శస్త్ర చికిత్సకు అవసరమైన ?4,00,769/- పీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్.ఓ.సి ని లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం శ్రీమతి అమూల్య ఆధ్వర్యంలో గుత్తుల సాయి, పల్లంరాజు తదితర నాయకులతో కలిసి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు, కూటమి శ్రేణులు తీసుకువచ్చిన వివిధ సమస్యలు పైన వచ్చిన వారి నుండి అర్జీలను, సీఎం రిలీఫ్ ఫండ్ అర్జీలను స్వీకరించారు. త్వరలోనే అర్జీలను పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని అర్జీ దారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ శ్రీమతి బందెల పద్మ, జిల్లా పార్టీ అధికార ప్రతినిధులు అడబాల రమాదేవి, యుగంధర్, రాజోలు ఎంపిపి శ్రీమతి కడలి శ్రీదుర్గ, మండలం పార్టీ అధ్యక్షులు అనుచూరి సునీత రామ పురుషోత్తం, అడబాల సాయిబాబా, తాడి సత్యనారాయణ, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు చుట్టుగుల్ల దుర్గావతి, చెల్లింగి సీతామహాలక్ష్మి సత్యనారాయణ, పిన్నమరాజు శ్రీనివాసరాజు, జిల్లా పార్టీ కార్యదర్శి రాపాక నవరత్నం, శ్రీమతి కాకి లక్ష్మీదేవి, కాకి లక్ష్మణరావు, పొలమూరి శ్యాంబాబు, ముప్పర్తి నాని, కసుకుర్తి త్రినాధ స్వామి, ఆరుమిల్లి భాను, గోనిపాటి రాజు, పప్పుల రమేష్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు కడలి ఏడుకొండలు, మెరుగుమువ్వల సత్య వరప్రసాద్, కడలి నాగేశ్వరరావు, కాంగ్రేగుల రామకృష్ణ, పోతురాజు కృష్ణ, కటికిరెడ్డి సత్యనారాయణ, కొల్లాటి సత్యనారాయణ, పొన్నాల జయకృష్ణ, ఉంగ్రాజవరపు బాబురావు, కొల్లాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి మట్టా అనంతలక్ష్మి, శ్రీమతి చింతపల్లి నాగలక్ష్మి, శ్రీమతి కొత్తపల్లి విజయలక్ష్మి, రాపాక మల్లికార్జునరావు, శిరిగినీడి బాబులు, బోనం సాయిరాం, మన్నే కొండలరావు, గుబ్బల నూకాలు, అంతర్వేదిపాలెం పుల్లయ్య, గెడ్డాడ వెంకటేశ్వరరావు, కట్టా సూరిబాబు, బూత్ కన్వీనర్ కట్టా శ్రీనివాస్, కట్టా శ్రీనివాస్, ఆదినారాయణ, కొల్లాబత్తుల గోపాలకృష్ణ, ముగ్గ పెద్దిరాజు, మెండా వెంకటేశ్వరరావు, కట్టా వెంకటరాజు, కడలి వెంకటరమణ, కడలి వెంకటరత్నం, కొల్లు రాము, పంగం సుధాకర్, అంతర్వేదిపాలెం పుల్లయ్య, పులగం రమేష్, కొండా కిషోర్, ముదునూరి శ్రీనివాసరాజు, బొంతు శ్రీనివాస్, బోనం చంటి చింతపల్లి నాగలక్ష్మి, యువనాయకులు జిల్లెళ్ళ పావెల్ రెడ్డి, అజయ్ బాబు, బోళ్ళ రాజేష్, కడలి రమేష్, పితాని దుర్గాప్రసాద్, చిట్టూరి సంతోష్, ముత్యపల్లి సురేష్, పట్నాల శ్రీను, భద్ర, గొల్ల జస్పాల్, చిగురుపాటి ఆనంద్, నేదూరి బాబు, మటపర్తి నాగేంద్ర, మరియు వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు వివిధ పార్టీ పదవులలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వైసీపీ ఎస్సి సెల్ కార్యదర్శిగా నెలపర్తి నాగరాజు నియామకం



**పాయకరావుపేట, అక్టోబర్ 9 (మీ వార్త ప్రతినిధి):** అనకాపల్లి జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా సీనియర్ నాయకులు నెలపర్తి నాగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులువైయస్ జగన్ తో పాటు అధిష్టాన పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ అధిష్టానము నాపై ఉన్న నమ్మకముతో నాకు ఈ అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ బాధ్యత నా కుటుంబ బాధ్యతగా బావించి పార్టి కి సేవసేస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన నియోజక వర్గ ఇంచార్జి కంబాల జోగులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిక్కాల రామారావు తో పాటు జిల్లా అధికార ప్రతినిథి దగ్గుపల్లి సాయిబాబా, మండల శాఖ అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు జగతా శ్రీనివాసరావు పట్టణ శాఖ అధ్యక్షులు దనిశెట్టి బాబి సుందరి త,సీతా రత్నం, శ్రీ దేవి, సీనియర్ నాయకులు దనిశెట్టి బాబూరావు లకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# బందరు రైలుపేట యూ.పి.హెచ్.సి పరిధిలో రైలుపేట లో "ఫ్రై డే డ్రై డే" కార్యక్రమం



**మచిలీపట్నం అక్టోబర్ 9(మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం శుక్రవారం బందరు రైలుపేట యూ.పి.హెచ్.సి పరిధిలో రైలుపేట ఏరియా లో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది, జిల్లా వైద్య శాఖ అధికారి దయాకర్ మరియు జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ గారి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్ కాలనిలో దోమలార్వ నియంత్రణ కోసం మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ రిలీజ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్స్ రాఘవేంద్రరావు గారు సూరిబాబు గారు మరియు హెల్త్ అసిస్టెంట్ చంద్ర మెహన్, ఏ.యన్.యమ్ భవాని పాల్గొన్నారు

# లోవోల్టేజ్ సమాఖ్య ను పరిష్కరించిన -- ఎమ్మెల్యే దేవ వర వరప్రసాద్



**రాజోలు అక్టోబర్ 09 కృపాపేట** లోవోల్టెజ్ కారణం గా ఎమ్మెల్యే గారిని కోరినప్పుడు వెంటనే స్పందన దేవ వరప్రసాద్ 63ఎజ ట్రన్స్ఫుర్మర్ ను ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభించినందుకు ధన్యవాదములు . ఈకార్యక్రమం లో రాష్ట్ర చిజుణజూ్రా డైరెక్టర్ పెదకాపు బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణికుమార్ సఖినేటిపల్లి నీటి సంఘం అధ్యక్షులు నామన నాగభూషణం, వెంకట్, మణికంఠ, బుదరువత్తుల మురళి పోలిశెట్టి గణేష్, ఎరుబండి చిన్ని, రావూరి నాగు, అయినమిల్లి సత్యనారాయణ, వెలిగొట్ల మల్లి, మెడిది రత్నరాజు, ఒ౩ వెల్ఫేర్ ప్రధాన కార్యదర్శి రాపాక మహేష్,సంఘ పెద్దలు నల్లి నరసయ్య, జార్జ్,ఇంజెటి చిట్టిబాబు, వెంకటరెడ్డి,దైవజనులు దేవ భూషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా --పాఠశాలల్లో మానసిక ఆరోగ్య ప్రతిజ్ఞ



**మలికిపురం అక్టోబర్ 10** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని డిస్ట్రిక్ట్ కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సెలర్ "పి.వి.వి.వర ప్రసాద్ "మరియు మలికిపురం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు మానసిక ఆరోగ్య ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమని, చదువులో ఏకాగ్రత, భావోద్వేగ సమతుల్యత, ఆత్మవిశ్వాసం, మంచి సంబంధాల నిర్మాణానికి మానసిక ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షల ఒత్తిడి, భయం, ఆందోళన, నిరాశ వంటి భావాలను ఎదుర్కొన్నప్పుడు వాటిని మనసులోనే దాచుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా కౌన్సెలర్లతో పంచుకోవాలని సూచించారు. ఇతరుల భావాలను గౌరవించడం, తోటి విద్యార్థులకు అండగా నిలవడం, ఎవరినీ కించపరచకుండా పరస్పర సహకారంతో మెలగడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంపై ఉన్న అపోహలు, వివక్ష తొలగించి ప్రతి విద్యార్థికి ఆత్మీయమైన, సురక్షితమైన పాఠశాల వాతావరణాన్ని కల్పించడం అందరి బాధ్యత అని ఈ కార్యక్రమం ద్వారా సందేశాన్ని అందించారు. 'మానసిక ఆరోగ్యం మన హక్కు -- ప్రతి ఒక్కరి సంక్షేమం మన బాధ్యత"లి అనే సందేశంతో విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పి.వి.వి.వర ప్రసాద్ డిస్ట్రిక్ట్ కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సెలర్ మలికిపురం మండలం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

# అంకంపేటలో యాభై లక్షలతో నిర్మిస్తోన్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 9 :** మండలంలోని పాల్తేరు పంచాయతీ, అంకంపేటలో హోం మంత్రి వంగలపూడి అనిత సహకారంతో సుమారు 50 లక్షల రూపాయలుతో నిర్మిస్తోన్న సిసి రోడ్లు నిర్మాణానికి శుక్రవారం కూటమి పార్టీల నాయకులు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం దేవవరపు రాజబాబు, దేవవరపు రఘు నాయకత్వంలో సిసి రోడ్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట కూటమి నాయకులు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, పాయకరావుపేట జనసేన నియోజకవర్గ ఇన్చార్జి, గెడ్డం బుజ్జి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు చించలపు పద్దు, పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలబాబు, తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి బొందు కాశీ విశ్వనాధ్ , క్లస్టర్ ఇంచార్జ్ వంకా వెంకటరమణ , జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఎగదాసు నానాజీ, పాల్తేరు తెలుగుదేశం గ్రామ శాఖ అధ్యక్షులు, కొంకుపూడి రమేష్, ఎంపీటీసీ సభ్యులు చిట్టిబాబు, అనిశెట్టి వెంకట సూరి, జనసేన సీనియర్ నాయకులు అక్కిరెడ్డి వరహాలు, ఉప సర్పంచ్ దేవవరపు శివరాజు, మాజీ ఉప సర్పంచ్ రాంబాబు, సిద్ధ సుబ్రమణ్యం, బుద్దాల శ్రీను, ఇసరపు తాతారావు, మాకినీడి సత్తిబాబు, ఘనసాల, గంగేశ్వర్ రావు, ముద్దాలి వీరబాబు, పెద కాపు గోపి, తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాతృభూమి సేవా సంఘం సేవలు అభినందనీయం.



### అనంతగిరి పీహెచ్ సి లో గర్భిణీలకు భోజన వసతి మాతృభూమి సేవా సంఘం సేవలు కొనియాడిన వైద్యులు.

**అనంతగిరి,అక్టోబర్ 9 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెలా 9వ తేదీన నిర్వహించే గర్భిణీల సాధారణ వైద్య పరీక్షల సందర్భంగా మాతృభూమి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోజన వసతి కార్యక్రమం ఎంతో అభినందనీయమని డాక్టర్ చంద్రకాంత్ మరియు డాక్టర్ కళ్యాణ్ ప్రశంసించారు. సుదూర ప్రాంతాల నుండి కొండప్రాంతాల మీదుగా పరీక్షలకై తరలివస్తున్న గర్భిణీలకు,వారికి సహాయకులుగా వస్తున్న ఆశా కార్యకర్తలకు ఈ భోజన ఏర్పాట్లు గొప్ప ఊరటనిస్తున్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా మాతృభూమి సేవా సంఘం అధ్యక్షులు అల్లక రాజు మాట్లాడుతూ, దాతల ఉదారత,స్థానికుల సహకారం అందితే భవిష్యత్తులో గిరిజన ప్రాంతాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ గర్భిణీలకు భోజనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లా సబ్బవరం,అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి,లంగుపర్తి ఆరోగ్య కేంద్రాలలో క్రమం తప్పకుండా భోజన సేవలు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అల్లూరి జిల్లా అధ్యక్షులు కరకవలస నగేష్ మాట్లాడుతూ,నమ్మకమైన సేవకులు,ఆసక్తి గలవారు ముందుకు వస్తే గిరిజన మారుమూల ప్రాంతాల్లో సంఘం సేవలను మరింత విస్తరిస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లా సమావేశాన్ని ఏర్పాటు చేసి, గర్భిణీలు మరియు స్థానిక ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు స్పష్టమైన కార్యాచరణను సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సంఘం సభ్యులు కటారి ఈశ్వరరావు,హరి మహేష్, ఉదయ్,రమేష్,హెచ్. ఈ వెంకటలక్ష్మి, ఆశా సిబ్బంది మరియు స్థానిక గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాతృభూమి సేవా సంఘం చేస్తున్న నిస్వార్థ సేవలను పలువురు అభినందించారు

# నూతన సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీఓ నరేంద్ర పడాల్‌కు ఆదివాసి ప్రెస్ క్లబ్ అభినందనలు

### గిరిజన సంక్షేమం,ఏజెన్సీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి





**చింతూరు అక్టోబర్ 09 మీ వార్త విలేకరి :** చింతూరు సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిట్టిపులి నరేంద్ర పడాల్‌ను చింతూరు డివిజన్ ఆదివాసి ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా నూతన అధికారికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేసింది. ఈ సందర్భంగా చింతూరు డివిజన్‌లోని గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ఆదివాసీల సంక్షేమం,విద్య, వైద్య రంగాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదివాసి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు నూతన అధికారిని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.
ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల్లో విద్య, వైద్య సేవలను మెరుగుపరచడంతో పాటు, రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే,ఆదివాసీల హక్కుల పరిరక్షణకు,వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
నూతన సబ్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి నాయకత్వంలో చింతూరు డివిజన్‌లో గిరిజన సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముందుకు సాగుతాయని ఆదివాసి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ ఆదివాసి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాక సీతరామయ్య, కార్యదర్శి మీడియం రమణమ్మ, సభ్యులు జల్లి నరేష్, ముచ్చిక నాగార్జున,తుర్రం చంటి,సోడి ప్రసాద్,చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఐ.టి.ఐ.ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్ శిక్షణ



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 9** ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్టీసీలో అప్రెంటిస్ షిప్ శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ప్రజా రవాణా అధికారి జి. సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ఐ.టి.ఐ.ఉత్తీర్ణులైన అర్హులైన అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ కింద అప్రెంటిస్‌షిప్ శిక్షణ పొందేందుకు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఐటీఐ లో డీజిల్ మెకానిక్,మోటార్ మెకానిక్,ఎలక్ట్రీషియన్,వెల్డర్ ట్రేడ్‌లలో ఉత్తీర్ణులైన అర్హులైన అభ్యర్థులు ఈనెల 11 నుంచి 26వ తేదీ వరకు అధికారిక వెబ్సైట్ లో ఆన్‌లైన్ ద్వారా అప్రెంటిస్‌షిప్ శిక్షణ కోసం తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పోలవరంలో సైబర్ నేరాలపై అవగాహన

గూడూరు ఎస్సై దివ్య ప్రకాష్



**గూడూరు అక్టోబర్ 9(మీ వార్త ప్రతినిధి)** కృష్ణా జిల్లా గూడూరు మండలం పోలవరం గ్రామంలో గూడూరు ఎస్సై దివ్య ప్రకాష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై, సీసీ కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య ప్రకాష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సైబర్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులు క్లిక్ చేయవద్దని, ఓ టి పి,బ్యాంక్ డిటైల్స్ ఎవరికీ ఇవ్వవద్దని హెచ్చరించారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. అలాగే గ్రామంలో నేరాల నియంత్రణ కోసం ప్రతి ఒక్కరూ తమ ఇళ్లకు, దుకాణాలకు, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు జరగకుండా నివారించవచ్చని, జరిగినా నిందితులను త్వరగా గుర్తించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరకులో 'యూత్ ప్లే ఫర్ పీస్'.

### శాంతి స్థాపనకు యువతే కీలకం!!.ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.





**అనంతగిరి/అరకు వ్యాలీ,అక్టోబర్ 9 ( మీ వార్త )** ప్రపంచంలో శాంతి స్థాపన జరగాలంటే యువత పాత్ర అత్యంత కీలకమని,ప్రతి ఒక్కరూ ఇందుకు సహకరించాలని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని నేచర్ కార్యాలయ ఆవరణంలో వైస్ మెన్ ఇంటర్నేషనల్,గ్రామీణ వికాస్,స్వాంతన ట్రస్ట్,మరియు యూఆర్ఐ సంయుక్త ఆధ్వర్యంలో "యూత్ ప్లే ఫర్ పీస్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు నిర్వాహకులు "పీస్ అంబాసిడర్" సర్టిఫికేట్‌ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ..సమాజంలో యువత పెడదారి పట్టడానికి బాల్యంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపించడమే ప్రధాన కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను కేవలం పాఠశాలలకు పంపించడంతోనే బాధ్యత తీరిపోదని,వారి హోంవర్క్‌లు కూడా తల్లిదండ్రులే రాసేసే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని పిల్లలు కౌమార దశలోనే గంజాయి,మద్యం, సిగరెట్లు వంటి వ్యసనాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచే పిల్లల్లో మంచి నడవడికను పెంపొందించాలని,గొప్ప వ్యక్తుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. చెడును నిర్ద్వంద్వంగా ఖండించి,మంచిని ప్రోత్సహించినప్పుడే సమాజంలో శాంతి వర్ధిల్లుతుందని స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో యూఆర్ఐ ఇండియా ప్రతినిధి ప్రొ.డా.అబ్రహం కరికం,అడ్వకేట్ రేణి జాకబ్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి,యువజన విభాగం డివిజనల్ ప్రధాన కార్యదర్శి మండ్యకేడ్డి బాలరాజు,మత్తాయి కుట్టి, ప్రొ.ఎన్.ప్రకాశ రావు,డా.ప్రజ్ఞాన్ కుమార్,కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ అభివృద్దే మా లక్ష్యం





**నెల్లూరు జిల్లా రూరల్ అక్టోబర్ 9( మీ వార్తా ప్రతినిధి)** నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పల్లెపండుగ 3.0 నిధులతో పెనుబర్తి, మాదరాజు గూడూరు, కాకుపల్లి గ్రామాలలో 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో సీ.సీ. రోడ్లకు శంకుస్థాపన చేసిన నెల్లూరు ఏఎంసీ ఛైర్మెన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెలరోజుల్లో ఈ అభివృద్ధి పనులను పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గారి ఆశీస్సులతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు 970 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ మండలంలో ఉన్న 18 గ్రామాల అభివృద్ధికి 134 కోట్ల రూపాయలను కేటాయించాము. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నెల్లూరు రూరల్ లో 100 కి 100 శాతం గెలిపించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి వద్ద రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి గౌరవాన్ని పెంచాలని కోరుతున్నా.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేలకోటలో పునరుద్ధరించిన ప్రాథమిక పాఠశాలను ప్రారంభించిన ప్రాజెక్టు అధికారి : నరేంద్ర పడాల్

**చింతూరు,అక్టోబర్ 09 మీ వార్త విలేకరి :** మండలంలోని నేలకోట గ్రామంలో శిథిలావస్థకు చేరిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని సమారిటన్స్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ పునరుద్ధరించింది.
పునరుద్ధరించిన పాఠశాల భవనాన్ని శుక్రవారం చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి నరేంద్ర పడాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీఓ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఇతర పాఠశాలల అభివృద్ధికి కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు సమారిటన్స్ ఫర్ ది నేషన్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

**గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణమే లక్ష్యం**




సమారిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ వ్యవస్థాపకుడు పి. రామ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో తమ సంస్థ పనిచేస్తోందని తెలిపారు. నేలకోట ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్న విషయం తమ దృష్టికి రావడంతో పునరుద్ధరణ చేపట్టినట్లు వివరించారు. ఈ పాఠశాలలో 38 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పాఠశాల అభివృద్ధి చేయాలనే సంకల్పంతో భవనాన్ని పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు అందించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని రామ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మోతుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య అధికారి డాక్టర్ నీల్ వాసు, వైద్య సిబ్బంది,గూడూరు, కొత్తపల్లి గ్రామపంచాయతీల కార్యదర్శులు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. భూపతి తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల బాబూరావును ఘనంగా సత్కరించిన హిందుస్థాన్ షిప్ యార్డ్ సిఎండిఓ చంద్రశేఖరన్ రఘురాం



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 9 :** పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ) గొల్ల బాబూరావు ఇటీవల పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ మెంబరుగా నియమితులైన సందర్భంగా హిందుస్తాన్ షిప్ యార్డ్ సిఎండిఒ చంద్రశేఖరన్ రఘురాం విశాఖ పట్నంలోని బాబూరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాబూరావుకు శాలువా కప్పి సత్కరించారు. పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. తనను ఘనంగా సత్కరించిన హిందుస్తాన్ షిప్ యార్డ్ సిఎండిఒ చంద్రశేఖరన్ రఘురాంకు బాబూరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆశావర్కర్స్ కు కనీసవేతనాలు చెల్లించాలని ఎమ్మెల్యే చిన రాజప్ప కు వినతి



**పెద్దాపురం అక్టోబర్ 9న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** ఆశ వర్కర్ లకు కనీస వేతనాలు ఇవ్వాలని, అన్నిరకాల సెలవులు ఇవ్వాలని, మట్టిఖర్చులు ఇవ్వాలని, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని, శిక్షణ పొందిన ఎఎన్ఎం, జిఎన్ఎం లకు పర్మినెంట్ పోస్టుల భర్తీసందర్భంగా ప్రాధాన్యత కల్పించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలని కోరుతూవిన్నపము పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప కు ఎ. పి ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ వేతనాలు పెంచి 7 సంవత్సరాలు అయ్యిందని గుర్తు చేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశావర్కర్ల వేతనాలు పెంచాలని కోరారు. 20 సంవత్సరాలుగా ఆరోగ్యశాఖలో పని చేస్తున్న ఆశావర్కర్లకు శెలవులు లేకపోవడంతో అనారోగ్యాల పాలౌతున్నారని, కావున ప్రభుత్వ అన్ని రకాల శెలవులు (వేసవి శెలవులు మినహా) ఆశావర్కర్లుకు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం చెల్లించే 10 వేలలో నెలలో పిహెచ్సి లకు మరియు ఆసుపత్రులకు వెళ్ళడానికి 3,4 వేలు ఖర్చులవుతున్నాయని, సంబంధంలేని పనులు చేయించడం, అధిక జనాభాలో పనిచేయటం వలన ఆశావర్కర్స్ తీవ్ర పనిఒత్తిడికి గురై అనారోగ్యంపాలౌతున్నారని తెలిపారు. చినరాజప్ప మాట్లాడుతూ ఆశావర్కర్స్ సమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లోవకుమారి, వరలక్ష్మి, నాగరత్నం, ఎం సత్యవతి, కె రామలక్ష్మి, బి జయలక్ష్మి, సీఐటీయూ నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సేవ మాధవ సేవతో సమానం...

**మచిలీపట్నం, అక్టోబర్ 9 (మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం ఈడేపల్లి జెట్టి కృష్ణమూర్తి ప్రభుత్వ వృద్ధుల శరణాలయంలో విశ్రాంత ఇండియన్ బ్యాంక్ మేనేజర్ వెచ్చా సత్యనారాయణమూర్తి 75వ జన్మదినోత్సవం సేవా కార్యక్రమం తో నిర్వహించారు.. వృద్ధాశ్రమంలో ఉన్న అందరికీ సత్యనారాయణమూర్తి తన జన్మదినోత్సవం సందర్భంగా టవల్స్ వంటి సబ్బులు, బట్టల సబ్బులు ఫ్రూట్స్ స్వీటు హాటు పంపిణీ చేశారు. కేకు కట్ చేసి అందరితో తన ఆనందాన్ని పంచుకున్నారు. వెచ్చ సత్యనారాయణమూర్తి 75 సంవత్సరాల వయసులో కూడా మచిలీపట్నంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మచిలీపట్నంలోని అనేక పాఠశాలలో ఉచితంగా ఫిజికల్ సైన్స్ బోధిస్తూ సమాజానికి తన వంతు చేయుత అందిస్తున్నారని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. వెచ్చ సత్యనారాయణమూర్తి సేవా కార్యక్రమం పదిమందికి ఆదర్శప్రాయమని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లో వెచ్చ భాగస్వాములు అవుతున్నారని మానవతా స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రతినిధి ముదిగొండ శాస్త్రి అన్నారు. వయోవృద్ధులు తల్లితండ్రులతో సమానం అని వారికి అందించే ప్రతి సేవా కార్యక్రమం భగవంతుడి సేవతో సమానమని వెచ్చా సత్యనారాయణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యుమానిటీ ఫౌండేషన్ నిర్వాహకురాలు నూర్జహాన్ బేగం మరో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మూర్తి,వృద్ధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు. 75 సంవత్సరాల వయసులో తమ వద్దకు వచ్చి తమతో


జన్మదినోత్సవ కార్యక్రమం జరిపినందుకు వయోవృద్ధులు వెచ్చ సత్యనారాయణ మూర్తి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

జనసేన నాయకుడు దాసరి శ్రీనివాస్,

**పెంటపాడు అక్టోబర్ 9 (మీ వార్త ప్రతినిధి)** విద్య ద్వారానే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని జనసేన నాయకుడు,విద్యాదాత దాసరి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో విద్యాదాత శ్రీనివాస్ విద్యార్థుల మెరుగైన చదువు నిమిత్తం గ్రంథాలయంలో పుస్తకాల కొనుగోలుకు ఇచ్చిన సొమ్ములతో ప్రధానోపాధ్యాయురాలు దాట్ల పద్మజ ఎన్ ఎం ఎం ఎస్ పుస్తకాలను కొనుగోలు చేశారు. శుక్రవారం వాటిని ఎస్ఎంసి చైర్మన్ సొరగాల రాంబాబు, మాజీ చైర్మన్ రావు లతో కలిసి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. విద్యను ఇష్టంతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. చరవాణి ని వదిలి పుస్తకాలను మాత్రమే చదవాలన్నారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని, ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి ఫలితాలను సాధించి ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధిలో ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని శ్రీనివాస్ ెల్లడించారు.ప్రధానోపాధ్యాయురాలు దాట్ల పద్మజ మాట్లాడుతూ చిరిగిపోయిన చొక్కా అయినా వేసుకో కానీ ఉన్నత భవిష్యత్తు కోసం ఒక పుస్తకాన్ని కొనుక్కొని చదవాలని సూచించారు. ఎస్ఎంసి చైర్మన్ సురగాల రాంబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, ఉపాధ్యాయుల శ్రమకు విధేయతతో



విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. దాత దాసరి శ్రీనివాస్ పాఠశాల అభ్యున్నతికి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ కళింగ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు ఎం ఎస్ ఎన్ వి ప్రసాద్, వేంద్ర శ్రీనివాస్ కుమార్, ఎన్ పోశయ్య, పద్మలత,కిరణ్మయి, నాగ మల్లిక,

## ప్రపంచ విప్లవకారుడు చేగువేరా 59వ వర్ధంతి సందర్భంగా ఓటు చోరీకి వ్యతిరేకంగా పోరాడుదాం- పీ .డి.ఎస్ యు- పి. వై ఎల్ ప్రజా సంఘాలు డిమాండ్.

**రామచంద్రపురం (మీ వార్తా ప్రతినిధి అక్టోబర్ 9,** 2026) ప్రపంచ విప్లవకారుడు, సాయుధ పోరాట యోధుడు చేగువేరా 59వ వర్ధంతిని పురస్కరించుకొని పి.డి. ఎస్. యు- పి. వై. ఎల్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రామచంద్రపురం పట్టణంలోని వైఎస్సార్ నగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మున్సిపల్ పాఠశాల లో కామ్రేడ్ చేగువేరా చిత్రపటానికి రామచంద్రపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలం మధుసూదన్ రావు, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ, మాజీ పి వై ఎల్ జిల్లా నాయకులు అంబటి కృష్ణ, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు రాజు, రామచంద్రపురం జనసేన పార్టీ నాయకులు నల్లా సుధాకర్, పాఠశాల హెచ్.ఎం జి. శ్యామల తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ద్రాక్షారామానికి చెందిన శంకర్ నారాయణ బుక్ షాప్, రామచంద్రపురంలోని లావణ్య బుక్స్ షాప్, ఆరోగ్య రక్ష మెడికల్స్‌కు చెందిన కరీం తదితర దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 65 మంది విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్




బ్యాగులు, పెన్నులు, అట్టలను అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలం మధుసూదన్ రావు, పీ.డి. ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్దు తదితరులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరమయ్యే పరిస్థితులను నివారించి, పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని, పేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు, ఇతర విద్యా సామగ్రిని ప్రభుత్వాలు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. చేగువేరా ఆశయాలను స్ఫూర్తిగా



తీసుకొని అన్యాయం, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా యువత, విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, ఎన్నికల వ్యవస్థలో అక్రమాలకు, ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని కోరారు.
విద్యార్థుల విద్యా హక్కుల పరిరక్షణతో పాటు ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం ప్రజా సంఘాలు నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటాలను కొనసాగిస్తాయని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ బి.సునీత, జి. జ్యోతిష్ణ దేవి, జి.వి.ఎల్ ప్రసన్న, కె సౌజన్య లక్ష్మి, స్థానికులు నేల శ్రీనివాస్, విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డముకు - నిమ్మలపాడు మార్గంలో ఆర్టీసీ బస్సు వేయండి..గిరిజన గుండె కోత వినండి.

ప్రజాప్రతినిధులు,అధికారులకు గిరిజనుల వేడుకోలు

**అనంతగిరి,అక్టోబర్ 9 ( మీ వార్త )** అనంతగిరి మండలంలోని డముకు నుండి నిమ్మలపాడు వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి,తమ రవాణా కష్టాలను తీర్చాలని వాలసి,నిమ్మలపాడు గ్రామ ప్రజలు శుక్రవారం విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ అధికారి సియ్యారి దొన్ను దొర,గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు.గిరిజన ప్రాంతాల్లోని రైతులు, సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే బస్సు సర్వీసును ప్రారంభించాలని వారు కోరారు.డముకు నుండి నిమ్మలపాడు మధ్య సుమారు 15 కిలోమీటర్ల పొడవునా సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే గిరిజనులు,ప్రైవేటు జీపులు, ఆటోలపైనే ఆధారపడాల్సి వస్తోంది.దీన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వాహనదారులు ఇష్టారాజ్యంగా అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని,నిరుపేద కుటుంబాలు అంత భారాన్ని మోయలేకపోతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.మార్కెటింగ్‌కు దూరమవుతున్న రైతులు, నిత్యవసరాలకు తిప్పలు స్థానిక రైతులు తాము పండించిన పంటలను, అటవీ ఉత్పత్తులను సమీపంలోని సంతలకు తరలించి విక్రయించుకోవాలన్నా,కనీస నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయాలన్నా ఈ 15 కిలోమీటర్ల ప్రయాణం వీరికి ఒక పెద్ద సవాలుగా







మారింది. రవాణా ఖర్చులకే ఎక్కువ మొత్తం ఖర్చవుతుండటంతో కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదని రైతులు వాపోతున్నారు.వృద్ధులు,గర్భిణులు,విద్యార్థులు అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు, పాఠశాలలకు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. న్యాయం చేయాలని నాయకులను అధికారులను విజ్ఞప్తి ఈ సుదీర్ఘ రవాణా ఇబ్బందులను అధిగమించడానికి ఆర్టీసీ బస్సు ఒక్కటే శాశ్వత పరిష్కారమని నిమ్మలపాడు,వాలసి గ్రామస్తులు స్పష్టం చేశారు.విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ యంత్రాంగం,జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని,ఈ గిరిజన రూట్‌లో తక్షణమే బస్సు సౌకర్యం కల్పించి తమకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు, రైతులు చేతులు జోడించి ేడుకుంటున్నారు.కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు,టిడిపి అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర,సుందర్ రావు,లక్ష్మణ్, భీమరాజు,మహిళ మండల అధ్యక్షురాలు నిర్మల, పలువురు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో దసరా నవరాత్రుల గోడ పత్రిక ఆవిష్కరణ

గుడివాడ అక్టోబర్ 9(మీ వార్త ప్రతినిధి)

కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ది.09.10.2026 వ తేది ఉదయం 10.30 గంటలకు అమ్మవారి సన్నిధిలో దసరా నవరాత్రుల సందర్భంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగినది. అందులో భాగంగా దసరా నవరాత్రుల ఏర్పాట్లు, పూజ కార్యక్రమాలు మరియు ప్రతి రోజు ఉచిత ప్రసాదములు, భజన కార్యక్రమములు, సాంస్కృతిక కార్యక్రమములు, కాలక్షేప మండపం ప్రారంభోత్సవం మరియు తాత్కాలిక పందిళ్ళు, తాత్కాలిక లైటింగ్ గురించి వివరించడం జరిగినది. ఈ పూజ కార్యక్రమములలో భక్తులు విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించి అమ్మవారి అనుగ్రహ పాత్రులు కాగలరని అని దేవస్థాన చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహనరావు మరియు సభ్యులు,కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలియజేసినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన చైర్మన్, శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన రావు ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ కళ్ళేపల్లి సుగుణ శేఖర్, శ్రీ వడ్లమూడి రవీంద్రబాబు శ్రీ మన్నెం వీర నాగేంద్రరావు, శ్రీ ముంగం ఆంజనేయులు, శ్రీమతి నూతలపాటి లక్ష్మీ పావని, శ్రీ పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు మరియు దేవస్థాన ముఖ్య అర్చక శ్రీ ఆర్.ఎస్.సి.ఎస్.సంతోష్ శర్మ పాల్గొన్నారు. . అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

## శస్త్ర చికిత్స కోసం రూ.పదివేలు వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఎటపాక, అక్టోబర్ 9, మీ వార్త ప్రతినిధి:** ఎటపాక కి చెందిన అభిలాష్ అనే వ్యక్తికి శస్త్ర చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ రూ. పదివేల ఆర్థిక సహాయం అందించింది. ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కిందపడిన అభిలాష్ తలపై గాయమవడంతో బ్లడ్ క్లాట్ అయింది. ఈ క్రమంలో గుంటూరులోని ఓ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించగా అతని శస్త్రచికిత్స కోసం ఆర్థిక సహాయం అందించాలని అతని కుటుంబ సభ్యులువసుధ ఫౌండేషన్ ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు రూ 10,000 ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు కు సూచించారు. ఈ క్రమంలో చింతూరు డిఎస్పి కె ఉదయ పావని చేతుల మీదుగా అభిలాష్ కుటుంబ సభ్యులకు రూ పదివేలకు సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణ, ఎస్సై అప్పలరాజు,వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ మచిలీపట్నంలో ఫీవర్ వార్డును సందర్శించి జ్వరగ్రస్తుల వివరములను సేకరించిన

జోనల్ మలేరియా అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**మచిలీపట్నం అక్టోబర్ 9(మీ వార్త ప్రతినిధి)** ఈరోజు జోనల్ మలేరియా అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియ్ను జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశానుసారం ఇటీవల మీడియాలో జ్వర సంబంధిత ఆందోళనల నేపథ్యంలో మచిలీపట్నం సభ్ యూనిట్ ఆఫీసర్ మురళి మరియు జిల్లా మలేరియా ఆఫీస్ సిబ్బంది సూపర్వైజర్ రాఘవేంద్రరావు, సూరిబాబు మరియు బాబా జిజిహెచ్ మచిలీపట్నంలో ఫీవర్ వార్డును సందర్శించి జ్వరగ్రస్తుల వివరములను సేకరించినారు మలేరియా మరియు డెంగ్యూ కి సంబంధించినకేసులు ఏమీ లేవనియు సాధారణ జ్వరముతో నలుగురు చికిత్స పొందుతున్నారని ఇంచార్జ్ వైద్యాధికారి తెలియపరిచినారు.



## అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తా.. జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తా--ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి గన్నవరం అక్టోబర్ 09( మీ వార్త విలేఖరి)** అమలాపురం పార్లమెంట్ సమన్వయకర్తగా నియమితులైన పి. గన్నవరం శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ నూతనంగా ప్రకటించిన సమన్వయ కమిటీ సభ్యులకు, నిర్వాహక దళ్ సభ్యులకు, సపోర్ట్ టీమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. అమలాపురం పార్లమెంట్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.

## నరసాపురంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**నరసాపురం ; అక్టోబర్ 9 మీ వార్త జిల్లా ప్రతినిధి.** నరసాపురం వీూణా కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ౄ+=ూ)' కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పశ్రీ మరియు ఆర్డీఓ శ్రీ దాసి రాజు తో కలిసి పాల్గొన్నారు. నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను, అర్జీలను వారు స్వయంగా స్వీకరించారు. ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే సమీక్షించారు. పౌర సేవలందించడంలో ఎలాంటి జాప్యం ప్రదర్శించరాదని, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపేలా అధికారులందరూ జవాబుదారీతనంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పరిపాలనను నేరుగా ప్రజల ముంగిటకు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

## యలమంచిలి మండలం పెదలంక గ్రామంలో ఉపాధిహామీశ్రామికులకు గౌరవం



**పాలకొల్లు ; అక్టోబర్ 9 మీ వార్త జిల్లా ప్రతినిధి.** పల్లె ప్రగతికి చెమటోడ్చే ఉపాధి హామీ శ్రామికుల శ్రమకు గౌరవం ఇవ్వడంతో పాటు వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు మంత్రి నిమ్మల రామానాయుడు చేపడుతున్న ఆత్మీయ కార్యక్రమాల్లో భాగంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో యలమంచిలి మండలం పెదలంక గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన లక్కీడ్రాలో మహిళలకు చీరలను అందించారు. శ్రామికులతో కలిసి ఆత్మీయంగా భోజనం చేశారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి పల్లె పండగతో శ్రీకారం

**అభివృద్ధి పనులతో కళకళలాడుతున్న నియోజకవర్గంలోని గ్రామాలు**

**భీమవరం మండలంలోని వెంప, శ్రీరామపురం, తుందుర్రు, బేతపూడి కరుకువాడ గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**





**భీమవరం ; అక్టోబర్ 9 మీ వార్త** జిల్లా ప్రతినిధి. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంతో గ్రామాలు సరికొత్త అభివృద్ధి పనులతో కళకళలాడుతున్నాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శుక్రవారం భీమవరం మండలం వెంప, శ్రీరామపురం, తుందుర్రు, బేతపూడి పంచాయతీ కరుకువాడ గ్రామంలో పల్లె పండగ 3.0 లో భాగంగా పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన, పలు రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. శ్రీరామపురంలో మైక్రో వాటర్ ప్లాంట్ ను, ప్రాధమిక పాఠశాల భవనంను వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో కొత్తగా సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు, అధునాతన డ్రైనేజీ వ్యవస్థలను నిర్మిస్తున్నామని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి పల్లె పండగతో శ్రీకారం చుట్టమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం ఏకంగా రూ. 11,085 కోట్ల భారీ నిధులను కేటాయించిందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ పల్లె పండుగ 3.0లో గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయని, కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే పల్లె పండుగ ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ గిరిజపతిని పరామర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం ; అక్టోబర్ 9 మీ వార్త జిల్లా ప్రతినిధి.** భీమవరం సీనియర్ జర్నలిస్ట్ గిరిజపతి (సాయంకాలం విలేకరి) ను శుక్రవారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆరోగ్యంగా ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, కొప్పర్తి నరసింహ మూర్తి, యలమంచిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నార్కెట్‌పల్లి ఎస్ఐ బంగారం రికవరీ వివాదం - ఎస్ఐ పై వేటు



**నల్గొండ :** నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో స్వాధీనం చేసుకున్న బంగారం రికవరీలో కొంత బంగారం పక్కదారి పట్టిందనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఆరోపణల నేపథ్యంలో నార్కెట్‌పల్లి ఎస్ఐ ని జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యవహారంలో మరో అధికారిపై కూడా ఆరోపణలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఆ అధికారిపై చర్యలు లేకపోవడంపై పోలీస్ శాఖలో విమర్శలు వినిపిస్తున్నాయి.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న పల్లి ఈశ్వర్ రావు






**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 9 ( మీ వార్త ప్రతినిధి ):** కరాటే రంగంలో విశేష ప్రతిభను చాటుతూ జంగారెడ్డిగూడేనికి చెందిన పల్లి ఈశ్వర్ రావు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ (ఔఖహీూ) ఇండియా ఆధ్వర్యంలో తమిళనాడులోని చెన్నైలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 810 మంది కరాటే క్రీడాకారులు ఒకేసారి పాల్గొని కరాటే చాప్‌లు ప్రదర్శించి ఈ ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఈ ప్రదర్శనలో భాగస్వామిగా నిలిచిన ఈశ్వర్ రావుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక సర్టిఫికెట్‌ను అందజేశారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెంపొందుతాయని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈశ్వర్ రావు సాధించిన ఈ విజయం పట్ల పలువురు క్రీడాకారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## 'పిఠాపురం లో అలా మొదలైశీది' చిత్ర యూనిట్ అమలాపురంలో సందడి





**అమలాపురం, మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 9** ప్రముఖ సీనియర్ దర్శకులు మహేష్ చంద్ర దర్శకత్వం వహించిన 'పిఠాపురం లో అలా మొదలైశీది' సినిమా శుక్రవారం విడుదలైంది. ఈ చిత్ర దర్శకులు, ప్రొడ్యూసర్, హీరో,ప్రేక్షకులతో కలసి మార్నింగ్ షో అమలాపురం శేఖర్ థియేటర్ లో చూసారు. ఈ మొదటి షో కి ముఖ్య అతిథిగా జనసేన సీనియర్ నాయకులు కల్వకొలను తాతాజీ హాజరయ్యారు. అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ సినిమా చూసిన ప్రేక్షకులు సినిమా చాలా బాగుంది అని, ఫ్యామిలీ తో కలిసి చూడదగ్గ సినిమా అని, ముఖ్యంగా ప్రతి ఆడపిల్ల వారి తల్లి తండ్రులతో కలసి చూడదగ్గ చిత్రం అని తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సినిమా అనంతరం ప్రేక్షకులతో కలసి కేక్ కటింగ్ చేసి ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి షో నుంచి పాజిటివ్ టాక్ రావడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకులు మహేష్ చంద్ర, చిత్ర నిర్మాతలు దుండిగల బాలకృష్ణ, మురళి, సంగీత దర్శకులు చిన్ని కృష్ణ, హీరోలు విరాట్ మిత్ర, సన్నీ అఖిల్, ప్రణీత్ సాయి, సినీ నటులు రమణలాల్, పట్టణ ప్రముఖులు,థియేటర్ యాజమాన్యం,చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొనారు.

## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

**రూ.1.01 కోట్లతో నిర్మించిన నాలుగు హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**

**వైద్య, ఆరోగ్య రంగాలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం/కె గంగవరం, మీ వార్తా ప్రతినిధి అక్టోబర్** 9:లి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ పరిధిలో నూతనంగా నిర్మించిన నాలుగు విలేజ్ హెల్త్ క్లినిక్‌లను శుక్రవారం ఆయన అధికారులు, కూటమి పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. గ్రామాల్లోనే వైద్య సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతాయని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

## రైల్వే జీఎం సందీప్ మాథుర్ తో రోజుల్లో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమావేశం



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 9 ( మీ వార్త ప్రతినిధి )** తాడేపల్లిగూడెం రైల్వే అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. గురువారం తాడేపల్లిగూడెం స్టేషన్ లో దక్షిణ కోస్తా జోన్ జీఎం సందీప్ మాథుర్, విజయవాడ డీఆర్ఎం మోహిత్ సోంకియాతో కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ వందేభారత్, గరీబ్ రథ్ హాల్ట్ కోసం గతంలోనే ప్రయత్నాలు చేశాం, జోన్ మార్పు వల్ల జాప్యం జరిగింది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తో మాట్లాడి త్వరలో సాధిస్తాం అన్నారు. తిరుపతి-వారణాసి కొత్త రైలు తాడేపల్లిగూడెం మీదుగా, విశాఖ-వారణాసి రైలు నరసాపురం వరకు పొడిగింపు, నరసాపురం-తిరువణ్ణామలై రైలు రోజూ నడపాలని ప్రతిపాదించామని తెలిపారు. అమృత్ భారత్ కింద రూ.27 కోట్లు ం రూ.18 కోట్లు, గూడ్స్ షెడ్ రోడ్డుకు రూ.11 కోట్లు, ఔటర్-టు-ఔటర్ బ్రిడ్జికి రూ.10 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. గూడ్స్ షెడ్ వద్ద 300 మీటర్ల రోడ్డు, ఫ్లైఓవర్లు, జువ్వలపాలెం =ఖదీ పనులకు త్వరలో అనుమతులు తీసుకురానున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.45 కోట్లతో స్టేషన్ అభివృద్ధి, 18 కొత్త రైళ్లకు విజ్ఞప్తి చేశాం. కేంద్ర మంత్రి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈతకోట తాతాజీ, పైడికొండల సింధు, గొర్రెల శ్రీధర్, దువ్వ శ్రీను, కోకా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మామిడికుదురు గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థ విఫలం





**మామిడికుదురు అక్టోబర్ 09( మీ వార్త విలేఖరి)** మామిడికుదురు గ్రామంలో రెండో వీధిలో ఉన్న 'హాజరుద్దీ అబ్బాస్ పంజా 'ప్రక్కన ఉన్న వీధిలో చెత్త కవర్లతో తీసుకుని వచ్చి, చెత్త వేసి అక్కడ ఉన్న పరిసర ప్రాంతాలను పాడు చేస్తున్నారు. అక్కడ పందులు వచ్చి గేదెలు, ఆంబోతులు, వచ్చి ఆ ప్రాంతాన్ని నాశనం చూస్తున్నాయి . దాంతోటి ఆ చుట్టుపక్క ప్రాంతాల్లో అసౌకర్యం కలుగుతుంది. అక్కడ నివాసం ఉంటున్న చుట్టుప్రక్కల వారు దుర్వాసనతో అనారోగ్యానికి గురవుతున్నారు. వర్షం వచ్చినప్పుడు రోడ్డు మీదకు కవర్లు తేలుతూ వస్తున్నాయి. స్థానికులు అనేకసార్లు పంచాయతీ సిబ్బందికి తెలియచేసిన పట్టించుకోవడం లేదు అని వాపోతున్నారు.

## టైలర్ల సమస్యలను పరిష్కరించండి

**మంత్రి లోకేష్ కు ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి విజ్ఞప్తి**



**ఉండవల్లి/ తాడేపల్లిగూడెం, అక్టోబర్ 9 (మీ వార్త ప్రతినిధి)** టైలర్ల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ నో కలిసి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి లోకేష్ ను కలిసిన ఆకాశపు స్వామి, రాష్ట్రంలో టైలర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, టైలరింగ్ సొసైటీలను ఫెడరేషన్ తో అనుసంధానం చేస్తున్న తీరును వివరించారు. టైలర్ల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రభుత్వ పథకం అమలు చేయాలని, ఫెడరేషన్ తో అనుసంధానమైన సొసైటీలలోని అర్హులైన టైలర్లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్, టైలర్ల సంక్షేమ పథకం అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. టైలర్ల సంక్షేమమే లక్ష్యంగా ఫెడరేషన్ కృషి చేస్తోందని, సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు అని ఆకాశపు స్వామి తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా కూటమి నాయకులు రూ.20 వేల ఆర్థిక సాయం



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 9 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబానికి ఎన్డీఏ కూటమి నాయకులు అండగా నిలిచారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆధ్వర్యంలో కూటమి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర కిరాణా సరుకులను అందజేశారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

## గుడిమెళ్ళంక (మూలపోడు)లో 132/33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థలం గుర్తింపు--ఎమ్మెల్యే దేవ వరప్రసాద్





**రాజోలు అక్టోబర్ 9.** గుడిమెళ్ళంక (మూలపోడు) గ్రామంలో 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం 5.25 ఎకరాల భూమిని అనువైన స్థలంగా గుర్తించినట్లు రాజోలు ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్ తెలిపారు. గ్రామంలోని సర్వే నంబర్లు 744/4, 745/1, 745/2, 746/5 పరిధిలో ఉన్న సీలింగ్ భూమిలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ స్థలాన్ని ూబ్రా ు=ూచీూజూ ఇంజనీర్లు పరిశీలించి, నిర్మాణానికి అనుకూలంగా ఉందని నిర్ధారించినట్లయితే సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గారు వెల్లడించారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం ద్వారా ప్రాంతంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## వికలాంగునికి మూడు చక్రాల రిక్షా బహుకరణ



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 9 ( మీ వార్త ప్రతినిధి ):** జనసేన పార్టీ ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య మాజీ జెడ్పిటిసి పోలాటి బాబ్జి చేతుల మీదగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి షేక్ నాగూర్ అనే వికలాంగులకు మూడు చక్రాల రిక్షా అందజేశారు. ఈ కార్యక్రమంలో యర్రా అప్పారావు. పీతల కృష్ణ మూర్తి. బాదరాల నరేష్. వాస రామకృష్ణ. మోతుగురు సతీష్. అనిల్. సూర్య ఉదర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# డముకు - నిమ్మలపాడు మార్గంలో ఆర్టీసీ బస్సు వేయండి..గిరిజన గుండె కోత వినండి.

ప్రజాప్రతినిధులు,అధికారులకు గిరిజనుల వేడుకోలు

**అనంతగిరి,అక్టోబర్ 9 ( మీ వార్త )** అనంతగిరి మండలంలోని డముకు నుండి నిమ్మలపాడు వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి,తమ రవాణా కష్టాలను తీర్చాలని వాలసి,నిమ్మలపాడు గ్రామ ప్రజలు శుక్రవారం విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ అధికారి సియ్యారి దొన్ను దొర,గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు.గిరిజన ప్రాంతాల్లోని రైతులు, సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే బస్సు సర్వీసును ప్రారంభించాలని వారు కోరారు.డముకు నుండి నిమ్మలపాడు మధ్య సుమారు 15 కిలోమీటర్ల పొడవునా సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే గిరిజనులు,ప్రైవేటు జీపులు,ఆటోలపైనే ఆధారపడాల్సి వస్తోంది.దీన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వాహనదారులు ఇష్టారాజ్యంగా అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని,నిరుపేద కుటుంబాలు అంత భారాన్ని మోయలేకపోతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం



చేశారు.మార్కెటింగ్‌కు దూరమవుతున్న రైతులు, నిత్యవసరాలకు తిప్పలు
స్థానిక రైతులు తాము పండించిన పంటలను, అటవీ ఉత్పత్తులను సమీపంలోని సంతలకు తరలించి విక్రయించుకోవాలన్నా,కనీస నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయాలన్నా ఈ 15 కిలోమీటర్ల ప్రయాణం వీరికి ఒక పెద్ద సవాలుగా మారింది.రవాణా ఖర్చులకే ఎక్కువ మొత్తం ఖర్చవుతుండటంతో కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదని రైతులు వాపోతున్నారు.వృద్ధులు,గర్భిణులు,విద్యార్థులు అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు, పాఠశాలలకు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.
న్యాయం చేయాలని ప్రజాప్రతినిధులు గిరిజనుల విజ్ఞప్తి



ఈ సుదీర్ఘ రవాణా ఇబ్బందులను అధిగమించడానికి ఆర్టీసీ బస్సు ఒక్కటే శాశ్వత పరిష్కారమని నిమ్మలపాడు,వాలసి గ్రామస్తులు స్పష్టం చేశారు.విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ యంత్రాంగం,జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని,ఈ గిరిజన రూట్‌లో తక్షణమే బస్సు సౌకర్యం కల్పించి తమకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు,రైతులు చేతులు జోడించి వేడుకుంటున్నారు.కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు,టిడిపి అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర,సుందర్ రావు,లక్ష్మణ్, భీమరాజు,మహిళ మండల అధ్యక్షురాలు నిర్మల, పలువురు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యం

విలస జెడ్పీ హైస్కూల్‌లో చిత్రలేఖనం, వ్యక్తృత్వ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 9** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం విలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన చిత్రలేఖనం, వ్యక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అమలకంటి చక్రవర్తి, అయినవిల్లి మండల బీజేపీ అధ్యక్షులు యనమదల వెంకటరమణ ముఖ్య అతిథులుగా పాల్గొని మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తమ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి చిత్రలేఖనం, వ్యక్తృత్వ పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఇటువంటి పోటీల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తి, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు.
చిత్రలేఖనం ద్వారా విద్యార్థులు తమ ఊహాశక్తిని,



ఆలోచనలను రంగుల రూపంలో అందంగా వ్యక్తపరచగలరని, వ్యక్తృత్వ పోటీల ద్వారా తమ అభిప్రాయాలను స్పష్టంగా, ధైర్యంగా ఇతరులకు వివరించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే ఇలాంటి పోటీల్లో పాల్గొనడం భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించేందుకు దోహదపడతాయని వారు తెలిపారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, నిరంతరం సాధన చేస్తూ విద్యా రంగంతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.



పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, మిగిలిన విద్యార్థులు కూడా నిరుత్సాహపడకుండా భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ వైస్ చైర్మన్ బి. దుర్గాభవాని, గ్రామ పెద్దలు సరెళ్ల దాసు, కంచర్ల శివరాం, నవుండ్రు సత్యనారాయణ, బొక్కా సత్యవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతులు అందుకున్న విద్యార్థులను పలువురు అభినందించారు.

# విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక మరియు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి...

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలలో ;ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత.

ప్రత్తిపాడు నియోజకవర్గం

**ఏలేశ్వరం ; అక్టోబర్ 09(మీ వార్త విలేఖరి)** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో నూతనంగా ప్రవేశించిన ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కళాశాలలో చేరిన నూతన విద్యార్థులు కళాశాలలో ఉండే ఆధునిక పరికరాలు మరియు విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని, చదువుతో పాటు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఫ్రెషర్స్ డే వేడుకలు సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు కళాశాల




వాతావరణానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువస్తాయని తెలిపారు. ఈ రోజు మీరు వినియోగిస్తున్న పరికరాలు మరియు వసతులు పి.యం ఉష లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు చేసినవని వాటిని జాగ్రత్త గా వినియోగించుకొని భావి తరాలవారికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ, ఎం.వి.ఆర్ ఫిజిక్స్ అకాడమీ డైరెక్టర్ డా. బి. వీరభద్రరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదివే తత్వాన్ని అలవరచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, క్రమశిక్షణతో కూడుకున్న శ్రమ జీవితాలను ఉన్నత శిఖరాలకు చేరుస్తాయని చెప్పడంలో అతిశయోక్తి లేదని సూచించారు. కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా కుర్చీలు, సోఫాలు కొనుగోలు చేసేందుకు రూ.50,000 విరాళాన్ని డా. బి. వీరభద్రరావు ముందుగానే అందజేశారు. కళాశాల అవసరాల కోసం ఆయన అందించిన ఈ సహకారం పట్ల ప్రిన్సిపాల్ డా. డి. సునీత కృతజ్ఞతలు తెలిపారు. విద్యాసంస్థల అభివృద్ధికి దాతలు అందించే సహకారం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీ కె వేంకటేశ్వర రావు, అధ్యాపకులు డా. ప్రయాగ మూర్తి ప్రగడ , వి రామ రావు , ప్రవీణ్ కుమార్ , ప్రసన్న కుమారి డా. మదీనా, డా. శివ ప్రసాద్, శ్రీ లక్ష్మి, డా. బంగార్రాజు , మేరీ రోజలీనా, పుష్పా, సతీశ్, నాగసత్యవేణి , యేసు మరియు అధ్యాపకేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్ధిని, విద్యార్దులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## విలేకరి పై దాడిని ఖండిస్తూ ఏలేశ్వరం మండల విలేకరుల నిరసన..

నిరసనకు మద్దతునిచ్చిన ప్రజా సంఘాలు.

పత్తిపాడు నియోజకవర్గం.

**ఏలేశ్వరం; అక్టోబర్ 09(మీ వార్త విలేఖరి)** ఇటీవల విధి నిర్వహణలో ఉన్న ప్రత్తిపాడు ప్రజాశక్తి విలేకరిపై అమానుష దాడిని ఖండిస్తూ ఏలేశ్వరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రజా సంఘాలు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు స్వర్ణ పూడి శ్రీనివాసరావు, శిడగం మాధవ లు మాట్లాడుతూ, ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే విలేకరులపైన దాడులు పెరిగాయని అన్నారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న అరాచక శక్తులను అణచివేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. నిజాన్ని నిర్భయంగా అక్రమాలను వెలికి తీసే విలేకరులపై దాడులు చేయడం అన్యాయం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో నాలుగో స్తంభం గా ఉన్న మీడియా హక్కులను కాలరాయడం ప్రతి ఒక్కరూ ఖండించవలసిన బాధ్యత ఉందన్నారు. నేటి వ్యవస్థలో భూ ఆక్రమణలు, దందాల పర్వం సాగుతుందని, ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. నిరసనకు మద్దతు తెలిపిన సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు మాట్లాడుతూ,



ప్రత్తిపాడు మండలం లంపకలోవలో డి పట్టా భూమిలో అక్రమార్కులు మట్టి తవ్వకాలు, అక్రమ నిర్మాణాలు చేపట్టంపై, వార్త కవరేజ్ కి వెళ్ళిన రమేష్ పై చేసిన తీవ్ర దాడిని ఖండిస్తున్నామన్నారు. సిపిఐ ( ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ నాయకులు కందుల ప్రసాద్, గండేటి నాగమణి మాట్లాడుతూ, వ్యవస్థలో అన్యాయాలు, అక్రమాలు పెరిగిపోయాయని, భూ దందాలు జోరు ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం చేసుకుంటున్న వారి సంఖ్య పెరిగిందని ఆరోపించారు. విలేకరుల వ్యవస్థ ఉండబట్టే, అక్రమాలు, అన్యాయాలు వెలుగు చూస్తున్నాయి అని అన్నారు. అనంతరం ఏలేశ్వరం మండల తహసిల్దార్ కొప్పిశెట్టి కీర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాసరావు, ముప్పల శ్రీనివాస్, షేక్ హస్సేన్, సాలా మల్లికార్జునరావు, అడపా దుర్గారావు, మూరా రాజశేఖర్, ఆకుల శివాజీ, దాసరి కృష్ణ,గొల్లపల్లి రాజబాబు, వక్కలంక ప్రసాద్, మరియు ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అమలాపురం పార్లమెంటరీ నిర్వాహకధల్ కమిటీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించిన రాంబాబు నాయుడు.

**రామచంద్రపురం (మీ వార్తా ప్రతినిధి అక్టోబర్ 9)** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొన్ని పార్లమెంట్ కమిటీలు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ అధికారికంగా నియమించడం జరిగింది. ఇందులో భాగంగా అమలాపురం పార్లమెంటరీ నిర్వాహ కధల్ 32 మంది కమిటీ సభ్యులలో రామచంద్రపురం నియోజకవర్గం నుంచి రాంబాబు నాయుడును నియమించడం జరిగింది. 2014 నుండి 2026 వరకు జనసేన పార్టీలో పనిచేస్తూ



దాదాపు 12 సంవత్సరాలు తర్వాత మొట్టమొదటిసారిగా నాకు తొలి పదవి అందించిన జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తూ, ఏ సమస్య ఉన్న సరే ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేస్తున్నాను. జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన వారందరి ని గుర్తించి జనసేన పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలియజేశారు... అదేవిధంగా మాతోపాటు అమలాపురం పార్లమెంట్ కమిటీలో నియమించబడిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు...

## టీడీపీ నేతల రాజీనామాలంటూ వైసీపీ తప్పుడు ప్రచారం

టీడీపీ నాయకులు ఆగ్రహం

**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 9 ( మీ వార్త ప్రతినిధి ):** జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామంలో టీడీపీ నాయకులు రాజీనామాలు చేస్తున్నారంటూ వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారంపై టీడీపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేశారు.పేరంపేట గ్రామంలో ఉన్న టీడీపీ నాయకులు రాజీనామాలు చేస్తున్నారంటూ వస్తున్న వార్తలను ఆ గ్రామ టీడీపీ నాయకులు, మండల నాయకులు తిప్పికొట్టారు. అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులను కలుస్తుంటే దాన్ని అడ్డం పెట్టుకుని టీడీపీ నాయకులు రాజీనామాలు చేస్తున్నారంటూ ఆ గ్రామంలోని కొంతమంది వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షులు కుక్కల మాధవరావు, ఉపాధ్యక్షులు గొల్లమందుల శ్రీనివాస్, ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోలి రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, టీడీపీ నాయకులు, కార్యకర్తలంతా ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ నాయకత్వంలో ఐక్యంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు.

## బీసీలు అంటేనే టీడీపీ.. టీడీపీ అంటేనే బీసీల పార్టీ: వలవల బాబ్జి

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 9 (మీ వార్త ప్రతినిధి)** బీసీలు అంటేనే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీలు అని తాడేపల్లిగూడెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి)అన్నారు. తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా




సమస్యల పరిష్కార వేదిక ను శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఏపీ భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల వద్ద నుండి అర్జీలను వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి తగు సమస్యలు పరిష్కారం అయ్యేదిశగా ఆయన చరవాణి లో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ బీసీలు అంటేనే తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం అంటే బీసీలు అని బాబ్జి పేర్కొన్నారు.34 శాతం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కేవలం 24 శాతం రిజర్వేషన్ తో ఎన్నికలు నిర్వహించడం వల్ల బీసీలు దక్కాల్సిన 16,800 పదవులను కోల్పోయారని, దీనికి జగన్మోహన్ రెడ్డే కారణమని విమర్శించారు. బీసీల సంక్షేమం, రాజకీయ సాధికారత కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వలవల బాబ్జి స్పష్టం చేశారు. అవసరమైన ప్రతి లబ్దిదారుడు టిడ్కో ఇళ్లకు దరఖాస్తులు చేసుకోవాలని, పింఛన్లు, ఇతర ఏ సమస్యలు ఉన్న గ్రీవెన్స్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, నాయకులు పాతూరి రాంప్రసాద్ చౌదరి, దాట్ల జగన్నాథరాజు, శ్రీమంతుల విజయలక్ష్మి, ముప్పిడి రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరు పార్లమెంట్ జనసేన కమిటీ సమన్వయకర్తగా పోల్నాటి బాబ్జి

**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ అక్టోబర్ 09 ( మీ వార్త విలేఖరి )** :స్థానిక సంస్థల ఎన్నికల ఏలూరు పార్లమెంట్ కమిటీలో జనసేన పార్టీ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జికి సమన్వయకర్తగా స్థానం లభించింది. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.?తనపై నమ్మకంతో కమిటీలో బాధ్యతాయుతమైన స్థానం




కల్పించినందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్యలకు పోల్నాటి బాబ్జి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్ పరిధిలో పార్టీ విజయానికి, బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# 'ఇరుముడి' తర్వాత రవితేజ సినిమా ఇదే!



మాస్ మహారాజా రవితేజ అభిమానులకు మరో ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చేసింది. తన తదుపరి సినిమాపై వస్తున్న వార్తలకు చిత్రబృందం అధికారిక ప్రకటనతో తెరదించింది. యువ దర్శకుడు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రవితేజ తన 78వ సినిమా చేయబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన వివరాలను నిర్మాణ సంస్థ బ్రిడ్స్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.

**రవితేజ -- వివేక్ ఆత్రేయ కాంబోలో**

రవితేజ కెరీర్‌లో 78వ చిత్రంగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌కు (=78) వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించనున్నారు. లక్ష్మణ్, శ్రీనిరావు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. కొంతకాలంగా ఈ కాంబినేషన్‌పై ప్రచారం జరుగుతుం డగా.. తాజాగా నిర్మాణ సంస్థ అధికారిక ప్రకటనతో ఈ వార్తలకు బలం చేకూరింది. ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌ను అక్టోబరు 11న ప్రకటించనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

కథానాయిక ఎవరు?

ఈ చిత్రంలో రవితేజ సరసన నటించబోయే కథానాయిక ఎవరు? ఇతర కీలక పాత్రల్లో ఎవరెవరు కనిపించను న్నారు? అనే విషయాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. టైటిల్ ప్రకటనతో పాటు సినిమా గురించి మరిన్ని వివరాలు వెల్లడవుతాయా? అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. దర్శకుడు వివేక్ ఆత్రేయ తనదైన కథాకథ నంతో ఈ చిత్రాన్ని ఎలా తెరకెక్కించనున్నారో చూడాలి

# రామ్ చరణ్ కీలక నిర్ణయం.. బాలీవుడ్ దర్శకుడికి నో చెప్పారా?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన, తన తదుపరి సినిమాల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. కథల ఎంపిక నుంచి దర్శకుల వరకు ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథకు రామ్ చరణ్ నో చెప్పారంటూ తాజాగా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలపై పూర్తి క్లారిటీ రావలసి ఉంది. రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడంతో పాటు చరణ్ నటనకు ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఈ విజయవంతమైన జోడీ మరోసారి కలిసి పనిచేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాత్కాలికంగా 'ఆర్‌సీ17'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నట్లు సమాచారం. దసరా సందర్భంగా సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా బాలీవుడ్ దర్శకుడు అపూర్వ లఖియా, రామ్ చరణ్‌ను కలిసి ఓ కథ వినిపించారనే ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే ఆ కథపై చరణ్ ఆసక్తి చూపలేదని, ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తన కెరీర్‌లో కీలకమైన దశలో ఉన్న రామ్ చరణ్, బలమైన కథలు ఉన్న సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన నిజంగానే ఈ దర్శకుడి ప్రతిపాదనను తిరస్కరించారా? అందుకు కారణం ఏమిటి? అనే విషయాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం లేదు. రామ్ చరణ్, అపూర్వ లఖియా గతంలో 'జంజీర్' సినిమాతో కలిసి పనిచేశారు. అమితాబ్ బచ్చన్ నటించిన అదే పేరుతో వచ్చిన హిందీ చిత్రానికి రీమేక్‌గా ఈ సినిమా రూపొందింది. తెలుగులో 'తుఫాన్' పేరుతో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయికగా నటించగా, సంజయ్ దత్, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితం ఆయన కెరీర్‌లో ఓ చేదు అనుభవంగా మిగిలిపోయింది.





# రిలీజ్ ముందే బంపరాఫర్.. యష్‌తో డేవిడ్ రెడ్డి దర్శకుడు కొత్త సినిమా?

ఫిలిం నగర్‌లో ప్రస్తుతం ఓ సరికొత్త చర్చ జోరుగా సాగుతోంది. మంచు మనోజ్ హీరోగా బ్రిటిష్ కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న పాన్-ఇండియా పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'డేవిడ్ రెడ్డి'. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న యువ దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి పేరు ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అతడి తొలి సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే, ఆయన పేరు కన్నడ రాకింగ్ స్టార్, పాన్-ఇండియా స్టార్ యష్‌తో ముడిపడి వినిపిస్తుండటం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. హనుమ రెడ్డి కథకు యష్ టీమ్ ఫిదా అయినట్లు తెలుస్తుంది. 'కేజీఎఫ్' 'టాక్సిక్' వంటి భారీ చిత్రాల తర్వాత యష్ చేయబోయే నెక్స్ట్ ప్రాజెక్టల జాబితాలో హనుమ రెడ్డి సినిమా కూడా చేరిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కేవలం కొత్త దర్శకుడే అయినప్పటికీ, హనుమ రెడ్డి మొదటి సినిమాకే రవి బస్రూర్, ఆచార్య వేణు, సుప్రీమ్ సుందర్ వంటి టాలెంటెడ్ అగ్ర టెక్నీషియన్లను రంగంలోకి దించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ టెక్నికల్ వాల్యూస్, సినిమా టీజర్ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ చూసే యష్ స్వయంగా ఈ దర్శకుడితో చర్చలు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విపరీతమైన బజ్ కేవలం సినిమాపై ఉన్న హైప్ కారణంగా పుట్టుకొచ్చిన గాసిప్ మాత్రమేనని కొందరు సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, దర్శకుడి విజన్ చూస్తుంటే కచ్చితంగా ఇది నిజమయ్యే అవకాశాలున్నాయని మరికొందరు బలంగా నమ్ముతున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌పై అటు యష్ క్యాంప్ నుంచి కానీ, ఇటు హనుమ రెడ్డి వైపు నుంచి కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఏది ఏమైనా, మంచు మనోజ్ లాంటి హీరోతో 'డేవిడ్ రెడ్డి' ద్వారా ఇండస్ట్రీని షేక్ చేయడానికి సిద్ధమవుతున్న హనుమ రెడ్డికి, రాబోయే రోజుల్లో ఏకంగా రాష్ట్రాలు దాటి పాన్-ఇండియా రేంజ్‌లో బిగ్ ఆఫర్స్ వస్తుండటం మాత్రం తెలుగు సినిమా రంగంలో సంచలనంగా మారింది. అసలు ఈ రూమర్ వెనుక నిజమెంత ఉందనేది తెలియాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే.

# తాను కూడా తెలుగమ్మాయినే

ది రాజాసాబ్ బ్యూటీ నిధి అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు పలు సినిమాల్లో హీరోయిన్‌గా చేసింది. ఈ ముద్దుగుమ్మ గతేడాది రిలీజైన ప్రభాస్ ది రాజాసాబ్ చిత్రంలో హీరోయిన్‌గా మెప్పించింది. ప్రస్తుతం సినిమాలు లేకపోయినా.. తాజాగా ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైంది. ఈ సందర్భంగా తనకు ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. తెలుగబ్బాయిని పెళ్లి చేసుకుంటారా? అని ఓ రిపోర్టర్ అడగడంతో దీనిపై స్పందించింది. అది తెలియదు.. మే బీ చేసుకోవచ్చంటూ సరదాగా నవ్వుతూ సమాధానమిచ్చింది. అంతేకాకుండా తనకు తెలుగు రాష్ట్రాలతో ఉన్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాను హైదరాబాద్‌లోనే పుట్టానని తెలిపారు. తాను కూడా తెలుగమ్మాయినేనని నిధి అగర్వాల్ స్పష్టం చేశారు. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# శర్వానంద్ భోగి.. క్రేజీ సాంగ్ రిలీజ్

టాలీవుడ్ హీరో శర్వానంద్ బైకర్ తర్వాత నటిస్తోన్న తాజా చిత్రం భోగి. ఈ మూవీకి సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే టీజర్ రిలీజ్ చేయగా ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ నుంచి క్రేజీ సాంగ్ రిలీజ్ చేశారు. ఎగిరి వరంగలేసి అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఈ పాటకు చంద్రబోస్ లిరిక్స్ అందించగా..నల్గొండ గద్దర్ నర్సన్న, కందుకూరి శంకర్‌బాబు, రేలారే గోపాల్ ఆలపించారు. ఈ సాంగ్ భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేశారు. కాగా.. ఈ చిత్రాన్ని 1960ల నాటి తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు నేపథ్య కథతో రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా వస్తోన్న ఈ సినిమా నవంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది.

